నమస్తే తెలంగాణ

వాతావరణం
గరిష్ఠం 30.3°
కనిష్ఠం 14.2°

సంగారెడ్డి

గురువారం 4, జనవరి 2018 ntnews.com ntsangareddy.com పేజీలు : 16



తెలంగాణ ప్రభుత్వం విద్యుత్ సరఫరాలో దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నది... వ్యవసాయానికి 24 గంటల పాటు కరెంటును అందజేస్తుండడంతో ఆటోస్టార్టర్ల తొలగింపుపై దృష్టి సారించింది. ఉదయం 6 గంటలు, రాత్రి 3 గంటల విద్యుత్ సరఫరా అయిన రోజుల్లో రైతులు తమ బోరుమోటర్లకు ఆటోస్టార్టర్లు బిగించుకున్న విషయం తెలిసిందే. ప్రస్తుతం 24 గంటలు విద్యుత్ సరఫరా అవుతున్న నేపథ్యంలో ఆటోస్టార్టర్లతో లైన్లపై భారం పడడంతో పాటు అదనంగా విద్యుత్ ఖర్చు అవుతున్నది. అదేప నిగా నడిస్తే మోటర్లు కాలిపోయి రైతులు నష్టపోయే ప్రమాదమున్నది. ఈ క్రమంలోనే ఆటోస్టార్టర్ల తొలగింపుపై విద్యుత్ శాఖ దృష్టి సారించింది. ఇప్పటికే మంత్రి హరీశ్‌రావు పిలుపుతో సిద్దిపేట జిల్లాలో పలు గ్రామాలకు చెందిన రైతులు స్వచ్ఛందంగా స్టార్టర్లు తొలగించుకున్నారు. జిల్లాలో కూడా ఆటోస్టార్టర్లతో వచ్చే నష్టాలను వివరిస్తూ కరపత్రాలతో పాటు గ్రామాల్లో దండోరాల ద్వారా విస్తృత ప్రచారానికి అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. జిల్లాలో మొత్తం 84,927 వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లు ఉండగా ప్రస్తుతం 70శాతం మోటర్లకు ఆటోమేటిక్ స్టార్టర్లు ఉన్నట్లు విద్యుత్ శాఖ ఎస్ఈ రవికుమార్ చెప్పారు. రైతులు స్వచ్ఛందంగా వాటిని తొలగించుకునే ప్రచారం చేయనున్నట్లు తెలిపారు. కాగా 9 గంటల విద్యుత్ సరఫరా సమయంలో 9 నుంచి 10 మిలియన్ యూనిట్ల విద్యుత్ వినియోగం కాగా 24 గంటల సరఫరాతో 10 నుంచి 11.50 మిలియన్ యూనిట్ల వరకు వినియోగం పెరిగిందని ఎస్ఈ వెల్లడించారు...

- సంగారెడ్డి, నమస్తే తెలంగాణ ప్రధాన ప్రతినిధి



ఆటోస్టార్టర్లు... తొలగించండహో..!





- విస్తృత ప్రచారానికి విద్యుత్‌శాఖ చర్యలు
- వ్యవసాయానికి 24 గంటల విద్యుత్ సరఫరా..
- జిల్లాలో 84,927 వ్యవసాయ కనెక్షన్లు
- 70 శాతం మోటర్లకు ఆటోమేటిక్ స్టార్టర్లు
- తొలగించేందుకు అధికారుల సన్నద్ధం
- స్వచ్ఛందంగా తొలగించాలని రైతులకు విజ్ఞప్తి
- ఆటోస్టార్టర్లతో వచ్చే నష్టాలపై కరపత్రాలతో ప్రచారానికి ఏర్పాట్లు

9

- సింగూరు లిఫ్టు ద్వారా సాగునీరు విడుదల
- ప్రాజెక్టు నియోజకవర్గానికి వరప్రదాయిని
- అన్నదాత శ్రేయస్సుకే అభివృద్ధి పథకాలు
- సాగుకు 24 గంటల విద్యుత్
- వచ్చే వానకాలం నుంచి పెట్టుబడులకు రూ.8వేలు
- ఎమ్మెల్యే బాబూమోహన్

9



యాసంగికి నీరు విడుదల



ఆదర్శం సావిత్రిబాయి పూలే

- విద్య ద్వారానే అభివృద్ధి సాధ్యం
- ప్రతి మహిళా విద్యావంతురాలు కావాలి
- మహనీయుల బాటలో నడుచుకోవాలి
- ఎమ్మెల్యే చింతా ప్రభాకర్

6

వ్యక్తిగత పరిశుభ్రతతోనే సంపూర్ణ ఆరోగ్యం

- నగర పంచాయతీ చైర్‌పర్సన్ కవిత సురేందర్‌గౌడ్
- జోగిపేటలో స్వచ్ఛ సర్వేక్షన్ ర్యాలీ

అందోల్, నమస్తే తెలంగాణ: వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచితేనే ఆరోగ్యానికి భద్రత ఉంటుందని అందోల్-జోగిపేట నగర పంచాయతీ చైర్‌పర్సన్ ఎస్ కవిత సురేందర్‌గౌడ్ అన్నారు. బుధవారం స్వచ్ఛ సర్వేక్షన్-2018 కార్యక్రమంలో భాగంగా జోగిపేటలో నగర పంచాయతీ ఆధ్వర్యంలో విద్యార్థులు, డ్వాక్రా సంఘాల మహిళలు ర్యాలీ చేపట్టారు. నగర పంచాయతీ కార్యాలయం నుంచి అంబేద్కర్ చౌరస్తా, జోగినాథ్ చౌరస్తా, బసవేశ్వర విగ్రహం చౌరస్తా, గౌని, పోచమ్మ దేవాలయం మీదుగా ర్యాలీని కొనసాగించారు. విద్యార్థులు ప్లకార్డులను ప్రదర్శిస్తూ, పారిశుద్ధ్యానికి సంబంధించిన నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ ఎస్.కవిత సురేందర్‌గౌడ్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ వ్యక్తిగత మరుగుదొడ్లను నిర్మించుకోవాలని, బహిరంగ మల, మూత్ర విసర్జనకు స్వస్తి పలకాలని పిలుపునిచ్చారు. పట్టణంలోని వ్యాపారులు, హోటళ్ల యాజమానులు చెత్తను బహిరంగ స్థలాల్లో వేయవద్దని, ప్లాస్టిక్ కవర్లను సంపూర్తిగా నిషేధించాలన్నారు. నీటిని వృధా చేయకుండా, పొదుపుగా వాడుకోవాలన్నారు. పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచే విధంగా ప్రతి ఒక్కరూ సహకరించాలన్నారు. నగర పంచాయతీ సేవల కొరకు 'సిటిజన్ బడ్డీ' యాప్‌ను, స్వచ్ఛ సర్వేక్షన్ యాప్‌లను గూగుల్ ప్లేస్టోర్ నుంచి డౌన్‌లోడ్ చేసుకోవాలని ఆమె సూచించారు. కార్యక్రమంలో కమిషనర్ అంబదాస్, వైస్ చైర్మన్ రాములు, కౌన్సిలర్లు ప్రదీప్‌గౌడ్, మెప్మా అధికారి భిక్షపతి, నాయకులు తొట్ల రామకృష్ణ, డ్వాక్రా సంఘాల సభ్యులు, విద్యార్థులు పాల్గొన్నారు



అందోలు-జోగిపేట నగర పంచాయతీ ఆధ్వర్యంలో స్వచ్ఛ సర్వేక్షన్ ర్యాలీని చేపడుతున్న చైర్‌పర్సన్, తదితరులు

ప్రభుత్వ దవాఖానల్లోనే ప్రసవాలు జరిగేలా చూడాలి


ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలిస్తున్న ఇన్‌చార్జి సర్పంచ్ లక్ష్మణ్

రాయికోడ్: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రవేశపెట్టిన కేసీఆర్ కిట్ల పంపిణీ పథకను ప్రతి గర్భిణి సద్వినియోగం చేసుకోవాలని ఇన్‌చార్జి సర్పంచ్ లక్ష్మణ్ అన్నారు. బుధవారం మండల కేంద్రమైన రాయికోడ్‌లోని ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్రాన్ని పరిశీలించారు. అనంతరం సిబ్బందితో ఆయన మాట్లాడుతూ ఆరోగ్య సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉంటు మాతా శిశు సంరక్షణ చేపట్టాలన్నారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది యాదవ్‌రావు,లక్ష్మి, కమలమ్మ ఉన్నారు.

104 ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

వట్‌పల్లి: మండల పరిధిలోని దేవునూర్-పాలడ్గు గ్రామాల్లో బుధవారం 104 ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వైద్య శిబిరంలో 62 మంది రోగులకు వైద్యసేవలందించినట్లు ఫార్మసిస్ట్ శ్రీనివాస్, ఎల్‌టీ సూర్యప్రకాశ్ తెలిపారు. ఈ శిబిరంలో పలు రకాల వ్యాధులకు పరీక్షలు నిర్వహించి మందులు అందజేశామన్నారు. అదే విధంగా చలి కాలంలో త్వరగా వ్యాప్తి చెందే వ్యాధుల నుంచి జాగ్రత్తగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో పైలట్ అశోక్, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

రోగాలపై అవగాహన

హత్నూర: 30 నుంచి 65 ఏండ్ల ప్రజలకు వ్యాప్తిచెందే రోగాలపై బుధవారం మండలకేంద్రమైన హత్నూర ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రజాప్రతినిధులకు అవగాహన కల్పించారు. ఈసందర్భంగా వైద్యురాలు శిరీష మాట్లాడుతూ 30 నుంచి 65 ఏండ్లలోపు వ్యక్తులకు 5 రకాల దీర్ఘకాలిక వ్యాధులు వ్యాప్తిచెందే ప్రమాదం ఉందని తెలిపారు. అందులో 3 రకాల క్యాన్సర్లు 2 రకాల డయాబెటీస్ వంటి వ్యాధులు సోకే అవకాశం ఉందని ప్రజలు వాటిపై ముందుగానే పూర్తి అవగాహన కల్గివుండటంవల్ల రోగాలబారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవచ్చని తెలిపారు. కార్యక్రమంలో సీహెచ్‌వో మహేశ్వర్, ఆయాగ్రామాల ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

బహిరంగ మలవిసర్జన లేని గ్రామాలుగా మార్చాలి

ఎంపీడీవో స్టీవెన్‌నీల్

రాయికోడ్: బహిరంగ మల విసర్జనలేని గ్రామాలుగా మార్చేందుకు ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందని ఎంపీడీవో స్టీవెన్‌నీల్ అన్నారు. బుధవారం మండల కేంద్రంమైన రాయికోడ్ ఎంపీపీ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. స్వచ్ఛ భారత్ మిషన్‌లో భాగంగా ప్రభుత్వం వందశాతం వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణానికి మండలంలోని అన్ని గ్రామాలను ఎంపిక చేసిందన్నారు. మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో 4093 మందికి వ్యక్తిగత మరుగుదొడ్లు మంజూరయ్యాయన్నారు. వీటిలో ఇప్పటి వరకు 1357 వ్యక్తి గత మరుగుదొడ్లు పూర్తి చేశామన్నారు. జనవరి 26 వరకు అన్ని గ్రామాలను సంపూర్ణ పారిశుద్ధ్య గ్రామాలుగా ఎంపిక చేసేందుకు తమ వంతు సహకారం అందించాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రస్తుతం మండల పరిధిలోని ఇందూర్, నాగన్‌పల్లి, కర్చల్, సంగాపూర్, శంశోద్దీన్‌పూర్, సిరూర్, కోడూర్ గ్రామాలు దాదాపుగా 100 శాతం మరుగుదొడ్ల నిర్మాణం చేపట్టే దిశగా వేగవంతంగా పనులు జరుగుతున్నాయని ఆయన తెలిపారు. మావేశంలో మండల ఉపాధి హామీ అధికారి షాహెద్, క్షేత్రస్థాయి సిబ్బంది పాల్గొన్నారు.


రాయికోడ్: సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీడీవో స్టీవెన్‌నీల్

మరుగుదొడ్ల నిర్మాణం పూర్తి చేయాలి

హత్నూర: ప్రభుత్వం మంజూరు చేసిన మరుగుదొడ్ల నిర్మాణం పనులను లబ్ధిదారులు వెంటనే పూర్తి చేయాలని హత్నూర సర్పంచ్ బాదెజయశ్రీ శివశంకర్‌రావు సూచించారు. బుధవారం హత్నూరలో గ్రామజ్యోతి కార్యక్రమం నిర్వహించారు. గ్రామ కార్యదర్శి మాణిక్యం, సాక్షర భారత్ మండల కోఆర్డినేటర్ చందర్, వార్డు సభ్యులు లక్ష్మయ్య, లక్ష్మి, ఏఎన్ఎం నిర్మల, వీవోఏ లక్ష్మయ్య, అంగన్‌వాడీ టీచర్లు పద్మ, రత్న, పాల్గొన్నారు.

7న గజ్వేల్ అయుత ధర్మదీక్ష



జోగిపేట పోలీస్‌స్టేషన్‌లో అయుత ధర్మ దీక్ష వాల్‌పోస్టర్‌ను విడుదల చేస్తున్న దృశ్యం

అందోల్, నమస్తే తెలంగాణ : సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలన్న ఏకైక లక్ష్యంతో కేంద్రంపై ఒత్తిడి తీసుకొచ్చేందుకు ఈ నెల 7న తలపెట్టనున్న 'అయుత ధర్మ దీక్ష' వాల్‌పోస్టర్‌ను విడుదల చేశారు. బుధవారం పట్టణంలోని వివిధ ప్రభుత్వ శాఖాల కార్యాలయాల వద్ద వేర్వేరుగా టీఎస్‌సీపీఎస్ ఈయూ సభ్యుల ఆధ్వర్యంలో ఈ వాల్‌పోస్టర్‌ను విడుదల చేశారు. నెల 7న గజ్వేల్‌లో ఉదయం 10 నుంచి సాయంత్రం 4 గంటల వరకు సంతోషిమాత దేవాలయం పక్కన ఓపెన్ గ్రౌండ్‌లో కార్యక్రమం నిర్వహిస్తున్నామని చెప్పారు.

సావిత్రిబాయి ఫూలే సేవలు మరువలేనివి

హత్నూర: సావిత్రిబాయి పూలే జయంతిని హత్నూర మండలం దౌల్తాబాద్‌లో బుధవారం పలు సంఘాల నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ భారతదేశంలో మహిళలకు బానిస సంకెళ్లు తెంపిన మొట్టమొదటి మహిళ అని కొనియాడారు. కార్యక్రమంలో నాయకులు రాజయ్య, శ్రీనివాస్‌రావు, కిషన్‌రావు, మహిపాల్, నరేశ్, భిక్షపతి పాల్గొన్నారు.

అందోల్‌లో..

అందోల్, నమస్తే తెలంగాణ : అందోల్-జోగిపేట నగర పంచాయతీ పరిధిలోని మహిళా పాలిటెక్నిక్ కళాశాలలో సావిత్రి బాయి పూలే జయంతి వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాలలో ఆమె చిత్రపటాన్ని ఏర్పాటు చేసి, పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ యోహన్ నాయకులు మొగులయ్య, సంతోష్, లక్ష్మణ్, మల్లేశం, షఫీ, స్వాతి పాల్గొన్నారు.

నేటి మహిళలకు సావిత్రి బాయి ఆదర్శం

మునిపల్లి: అనాగరిక స్థితిలో బహుజనులకు చదువుచెప్పి జ్ఞానం అందించడానికి కృషి చేసిన సావిత్రిబాయి పూలే నేటి మహిళలకు ఆదర్శం అని మునిపల్లి మండల బాబుమోహన్ యువసేన అధ్యక్షుడు నర్సింహులు ముదిరాజ్ అన్నారు. బుధవారం మండల కేంద్రమైన మునిపల్లితో పాటు,ఆయా గ్రామాల్లో సావిత్రిబాయి పూలే జయంతిని ఘనంగా నిర్వహించారు. అదే విధంగా కంకోల్‌లో సావిత్రిబాయి పూలే జయంతిని ఘనంగా జరుపుకున్నారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి శశికళ,జిల్లా అధ్యక్షుడు భూమి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి లక్ష్మయ్య యాదవ్, ఖమ్రోద్దీన్, ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.


మునిపల్లి: మునిపల్లి ఆదర్శ పాఠశాలలో సావిత్రిబాయి పూలే జయంతిని నిర్వహిస్తున్న దృశ్యం

ప్రతి ఇంటిలో మరుగుదొడ్డి నిర్మించుకోవాలి


కోర్పోల్‌లో గ్రామ సభ దృశ్యం

పుల్కల్: ప్రతి ఇంటికీ మరుగుదొడ్డి నిర్మించుకోవాలని కోర్పోల్ సర్పంచ్ కళాలి సావిత్రమ్మ గ్రామస్తులకు విజ్ఞప్తి చేశారు.బుదవారం కోర్పోల్‌లో ఏర్పాటు చేసిన గ్రామసభలో మాట్లాడుతు ప్రతి ఇంటికి మరుగుదొడ్డి నిర్మించుకుని గ్రామంలో పారుశుద్ధ్యాన్ని కాపాడాలని కోరారు. గ్రామంలో శ్మశాన వాటిక నిర్మించాలని, మిషన్ భగీరథ నల్లా కనెక్షన్లు ఇవ్వాలని తీర్మానాలు చేశారు.ఈ సమావేశంలో పంచాయతీ కార్యదర్శి నర్సమ్మ వార్డు సభ్యులు పాల్గొన్నారు.

టీపీటీఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ


టీపీటీఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న నాయకులు

వట్‌పల్లి: టీపీటీఎఫ్ నూతన సంవత్సర(2018)క్యాలెండర్‌ను మండల విద్యాధికారి కృష్ణ, టీపీటీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు నాసర్‌పటేల్ బుధవారం వట్‌పల్లిలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నాసర్‌పటేల్ మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం, ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులను కల్పించి వాటిని బలోపేతం చేయడంకోసం టీపీటీఎఫ్ నిరంతరం కృషి చేస్తుందన్నారు. కార్యక్రమంలో వట్‌పల్లి ప్రాథమిక పాఠశాల హెచ్ఎం శ్రీదేవి, ఉన్నత పాఠశాల సిబ్బంది మల్లేశం, నవీన టీపీటీఎఫ్ బాధ్యులు అశోక్‌కుమార్, రవీందర్, శివకుమార్, జైపాల్ పాల్గొన్నారు.

ధ్యానంతో ఆరోగ్యం

అందోల్, నమస్తే తెలంగాణ : ప్రతి రోజూ ధ్యానం చేయడం వల్ల మానసిక ప్రశాంతత లభిస్తుందని హార్ట్‌ఫుల్‌నెస్ ధ్యాన శిక్షణ నిర్వాహకురాలు లక్ష్మి అన్నారు. బుధవారం జోగిపేటలోని తూర్పుగౌని ముదిరాజ్ సంఘం భవనంలో హార్ట్‌ఫుల్‌నెస్ ధ్యాన శిక్షణ కేంద్రం ఆధ్వర్యంలో అంగన్‌వాడీ టీచర్లకు, ఆయాలకు ఉచిత ధ్యాన శిక్షణ శిబిరాన్ని ఏర్పాటు చేశారు . సీడీపీవో జయమ్మ, సూపర్‌వైజర్ అక్తర్ బేగ్, హార్ట్‌ఫుల్‌నెస్ ట్రైనర్ సుబ్రహ్మణ్యం, మధుసూదన్‌రెడ్డి, పద్మ పాల్గొన్నారు.


కార్యక్రమంలో మాట్లాడుతున్న హార్ట్ ఫుల్‌నెస్ ధ్యాన శిక్షణ నిర్వాహకురాలు లక్ష్మి

ఏళ్ల నాటి బ్రిడ్జికి స్వరాష్ట్రంలో మోక్షం

ప్రయాణం సుగమమం • డబుల్ రోడ్లతో వాహనదారుల హర్షం

గుమ్మడిదల : ఏండ్ల నాటి బ్రిడ్జికి శిథిలావస్థకు చేరుకుంది. 84 ఏండ్ల క్రితం నిర్మించిన ఈ బ్రిడ్జిని దాటాలంటేనే ప్రజ లు జంకేవారు. శిథిలావస్థకు చేరిన బ్రిడ్జికి స్వరాష్ట్రం మోక్షం లభించింది. మండలంలోని బొంతపల్లి పారిశ్రామికవాడ రోడ్డు మధ్యలో ఉన్న జామ తోటలో వాగు ఉంది. వాన కాలం వచ్చిందంటే కురిసే వానలకు వాగు నిండిపొంగి పొర్లిదే. రాక పోకలు ఆగిపోయేవి. ఈ దారి మీదుగానే జిల్లాలోని సుప్రసిద్ధ శైవక్షేత్రమైన భద్రకాళీ సమేత వీరభద్రస్వామి ఆలయానికి పోవాలసి వచ్చేది. వాగు పొంగి పొర్లుతుండడంతో భక్తులు దూర ప్రాంతాల నుంచి వచ్చిన వారు వెనుతిరిగడమో. లేదా రెండు మూడు రోజుల ఇక్కడి గడిపేవారని స్థానికులు చెబు తున్నారు. ఈ సమయంలో భక్తుల సౌకర్యార్థం వీరభద్రస్వామి వాగు (జామ తోట)లో 1930 ఏటా సికింద్రాబాద్ నగరానికి చెందిన వీరభద్రస్వామి భక్తుడు మాచెర్ల శివ చిదంబరమయ్య డంగు సున్నంతో సింగిల్ రోడ్డు వేయించి బ్రిడ్జి నిర్మించారు. ఈ బ్రిడ్జి కిందుగా వీరన్న చెరువు పొంగి పొర్లితే వచ్చే అలుగు వరద, చుట్టు ఉన్న వరద నీరు ఈ బ్రిడ్జిలోంచి పోయేవి. నాడు ఈ బ్రిడ్జి నిర్మాణంతో భక్తులకు ప్రయోజనకరంగా మారింది. ఉమ్మడి రాష్ట్రంలో కూడ ఈ బ్రిడ్జి పునరుద్ధరణకు నోచుకోలేదు. గత రెండు ఏండ్ల క్రితం కురిసిన భారీ వానలకు బ్రిడ్జి మీదుగా నీరు వెళ్లడంతో రెండు మూడు రోజుల రాక పోకలు ఆగిపోయాయి. బ్రిడ్జికి సీఎం కేసీఆర్ పాలనలో రూ. కోటి 60 లక్షల నిధులతో నూతన బ్రిడ్జి నిర్మాణానికి మోక్షం లభించింది.



బొంతపల్లి జామతోట ప్రాంతంలో నూతనంగా నిర్మించిన వీరభద్రస్వామి బ్రిడ్జి



బ్రిడ్జిని 1934లో శంకుస్థాపన బోర్డు (ఫైల్)

బ్రిడ్జికి స్వరాష్ట్రంలో మోక్షం...

ఉమ్మడి రాష్ట్రం నుంచి ప్రత్యేక తెలంగాణ ఏర్పడడంతో రాష్ట్ర ప్రభుత్వం సింగిల్ రోడ్లకు డబుల్ రోడ్లుగా ఆధునీకరణ పనులు చేపట్టింది. అందులో భాగంగా మండలంలోని ఈ బ్రిడ్జికి మోక్షం లభించింది. నూతన బ్రిడ్జి నిర్మాణానికి రూ.కోటి 60 లక్షల నిధులు మంజూరు కావడంతో గత ఏడాది అగస్టు 3వ తేదీన ఎంపీ కొత్తప్రభాకర్‌రెడ్డి, పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డిలు బ్రిడ్జి పనులకు శంకుస్థాపన చేశారు. దీంతో పనులు వేగంగా సాగడంతో బ్రిడ్జి పనులు పూర్తి అయ్యాయి. ప్రజలకు అందుబాటులోకి వచ్చింది.



బొంతపల్లి వీరభద్రస్వామి పాత బ్రిడ్జి మార్గం (ఫైల్)

ఏళ్ల నాటి బ్రిడ్జికి మోక్షం వచ్చింది



ఏండ్ల నాటి బ్రిడ్జికి సీఎం కేసీఆర్ పాలనలో మోక్షం లభించింది. గడిచిన 84 ఏళ్ల నుంచి ఏ పాలకులు కూడ మరమ్మతులు చేయించలేరు. కానీ స్వరాష్ట్రంలో కోట్ల నిధులతో నూతన బ్రిడ్జి ఏర్పాటు చేయడం సంతోషంగా ఉంది. వీరభద్రస్వామి ఆలయానికి, పరిశ్రమల్లో పని చేసే కార్మికులు హాయిగా ఈ బ్రిడ్జి మీదుగా పోవడానికి వీలు కలిగింది. బ్రిడ్జికి పనులు పూర్తి కావడం స్థానికులతో పాటు ఇటుగా వచ్చేవారికి సమస్య తీరింది.

- గటాటి భద్రప్ప, మాజీ ఎంపీటీసీ, బొంతపల్లి

సమస్య తీరింది...



కోట్ల రూపాల నిధులతో డబుల్ రోడ్డు, బ్రిడ్జిలు అవుతున్నాయి. శిథిలావస్థకు చేరకున్న వీరభద్రస్వామి బ్రిడ్జికి కోట్ల నిధులతో నూతన బ్రిడ్జిని నిర్మించారు. దీంతో రాక పోకలు సాఫిగా సాగుతున్నాయి. గతంలో ఈ రోడ్డు మీదుగా ప్రయాణించాలంటే అర చేతుల్లో ప్రాణాలు పెట్టుకుని వాహనాలు నడిపేవారు. తరుచూ ప్రమాదాలు కూడ జరిగేవి. సీఎం కేసీఆర్ పాలనలో రోడ్లు ఆధునికరించడంతో సమస్యలు తీరాయి. సీఎం పాలనకు ప్రజలు నీరాజనాలు పలుకుతున్నారు.

- గౌరీశంకర్‌గౌడ్, ఉపసర్పంచ్ ,బొంతపల్లి

నగర పంచాయతి కార్యాలయము అందోల్ - జోగిపేట్
సంగారెడ్డి - జిల్లా

బహిరంగ వేలము ప్రకటన

నెం.ఎ1/169/2017-18 తేది : 03-01-2018

ఇందుమూలంగా పట్టణ ప్రజలకు మరియు వ్యాపారస్థులకు తెలియజేయునది ఏమనగా అందోల్ - జోగిపేట్ నగర్ పంచాయతి సంబంధించిన ఈ దిగువ చూపిన దుకాణమునకు నెలసరి అద్దె ప్రాతిపదిక పైన (3) సంవత్సరముల కాలమునకు కేటాయించుటకు ఈ దిగువ షరతులకు లోబడి నగర పంచాయతి కార్యాలయ బహిరంగ వేలము నిర్వహించుటకు నిర్ణయించడమైనది. బహిరంగ వేలములో పాల్గొనుటకు దరఖాస్తు సమర్పించు చివరి తేది : 11-01-2018 మరియు బహిరంగ వేలము తేదీలు చూపనైనది.

క్రమ సంఖ్య	వేలము నిర్వహించే షాప్ వివరములు	షాప్ విస్తీర్ణం (చ.మీ.లలో)	నగర పంచాయతి నిర్ణయించిన నెలసరి అద్దె	వేలము తేది మరియు సమయము	రిజర్వేషన్ క్యాటగిరి
1	2	3	4	5	6
1	గాంధీ పార్క్ వద్ద గల 12 షాపుల సముదాయము	10	6000/-	తేది : 12/1/2018 సమయం: 11.00 గం.లకు	మంగలి/చాకలి వారికి షాప్ నెం. 12, కేటాయించనైనది
2	మార్కెట్ రోడ్ సైడ్ కల 5 షాపుల సముదాయము	10	5000/-	తేది : 12/1/2018 సమయం: 11.00 గం.లకు	SC దుకాణం నెం. 1,2,3 ST దుకాణం నెం. 4 PH దుకాణంనెం. 5 కేటాయించనైనది
3	18 మాంసహారపు దుకాణా సముదాయము	10	3000/-	తేది : 12/1/2018 సమయం: 12.00 గం.లకు	జనరల్
4	9 కూరగాయల దుకాణముల సముదాయము	10	3000/-	తేది : 12/1/2018 సమయం: 1.00 గం.లకు	జనరల్

వేలము నిబంధనలు :

1.ధరావత్తు సొమ్ము క్రమ సంఖ్య 1,2,3 కాలములో చూపబడిన దుకాణములకు రూ. 1,00,000/-లు మరియు క్రమసంఖ్య 4లో చూపబడిన కూరగాయల దుకాణములకు రూ. 50,000/-లు శ్రీయుత కమీషనర్ నగర పంచాయతి అందోల్-జోగిపేట్ పేర ఏదైనా జాతీయ బ్యాంకులో తీసిన డిమాండ్ డ్రాఫ్టును నిర్ధారిత దరఖాస్తుతో పాటు జత చేసి పైన చూపిన దరఖాస్తు సమర్పణ తేదిలలో నగర పంచాయతి కార్యాలయములో సమర్పించి రశీదు పొంది, బహిరంగ వేలము తేది మరియు సమయమున జరుగు వేలము పాటలో పాల్గొనవలెను.

2.దరఖాస్తుతో పాటు 1) నివాస ధృవీకరణ పత్రము లేదా రేషన్ కార్డు, 2) కుల ధృవీకరణ పత్రము, 3)నోడ్యూ సర్టిఫికేట్, 4) రూ. 2.00 లక్షల సాల్వేన్సీ సర్టిఫికేట్ బ్యాంక్ ద్వారా లేదా శ్రీయుత తహశీల్దార్ కార్యాలయము ద్వారా లేదా నగర పంచాయతి కార్యాలయము ద్వారా జారీ చేయబడినది దానిని జతపరచవలెను.

3.షెడ్యూల్ కులముల వారికి, షెడ్యూల్ తెగల వారికి మరియు వికలాంగులకు సాల్వేన్సీ అవసరము లేదు.

4.క్రమ సంఖ్య 3లో 18 దుకాణముల సముదాయమునకు సంబంధించి మాంస విక్రయదారులు మాత్రమే టెండర్ దాఖలు చేయవలెను.

5.వేలము ధృవీకరణ పొందిన రోజు నుండి (7) దినములలో పాట పాడినటువంటి నెలసరి అద్దె మూడు (3) మాసములకు అడ్వాన్సు రూపములో కార్యాలయములో చెల్లించి రశీదు పొందవలెను.

6.షాప్ కేటాయింపు పత్రము పొందిన తేది నుండి (30) రోజులలో లీజు డీడ్‌ను రిజిస్ట్రేషన్ శాఖ వారి ద్వారా విధిగా రిజిస్ట్రేషన్ చేయించుకొనవలెను. మరియు షాప్ కేటాయింపు పత్రము పొందిన (7) రోజులలో లీజు డీడ్ రిజిస్ట్రేషన్ నకు సంబంధించిన వేలములో నిర్ణయించబడిన నెలసరి అద్దె ప్రకారము 3 సంవత్సరముల అద్దె విలువ 1% రుసుమును స్టాంప్ డ్యూటీ మరియు రిజిస్ట్రేషన్ నిమిత్తము నగర పంచాయతి కార్యాలయములో విధిగా చెల్లించవలెను.

7.వేలములో నిర్ధారించబడిన నెలసరి అద్దెను ప్రతి నెల విధిగా 10వ తారీఖులోపు చెల్లించవలెను. నిర్ణీత గడువు నుండి (30)రోజుల లోపు అద్దె చెల్లించని యెడల లీజు రద్దుచేయబడును.

8.వేలములో పాల్గొనువారు నగర పంచాయతి ఎలాంటి బకాయి ఉండరాదు.

9.వేలము పాట సంతృప్తికరముగా లేని యెడల రద్దు పరచి తిరిగి వేలము వేయుటకు మరియు వేలము వాయిదా వేయుటకు కమీషనర్ గారికి అధికారము కలదు.

10.ఇట్టి వేలము కౌన్సిల్ ఆమోదమునకు లోబడి యుండును.

11.బహిరంగ వేలములో ఎక్కువ మొత్తము పాట పాడిన వారికి వేలము పాట హక్కు వర్తింప చేయబడును.

12.వేలము షాప్ పొందిన వారు ఎట్టి పరిస్థితులలో కూడా ఇతరులకు సబ్ లీజు/కిరాయికి ఇవ్వకూడదు.

13.అగ్రిమెంట్ లోని నిబంధనలు అతిక్రమించిన యెడల ఏ విధమైన ముందస్తు నోటీసు లేకుండా లీజును రద్దు పరచి తిరిగి వేలము వేయు అధికారము కమీషనర్ గారికి ఉండును.

14.మిగతా వివరములు కార్యాలయము పని వేళలో తెలుసుకొనవచ్చును.

15.వేలములో పాల్గొనదలచిన వారు రూ. 1000/-లు కార్యాలయములో చెల్లించి దరఖాస్తు ఫారము పొందగలరు.

16.దరఖాస్తులు సమర్పించుటకు నిర్ణయించబడిన చివరి తేది : 11-01-2018 సాయంత్రము 4.00 గంటల తర్వాత వచ్చిన దరఖాస్తులు పరిగణించబడవు.

నోటు : పూర్తి వివరములు కొరకు నగర పంచాయతి కార్యాలయము నందు కార్యాలయ పనివేళలో సంప్రదించగలరు.

సం/- **కమీషనర్**
నగర పంచాయతి అందోల్-జోగిపేట్

బంధువు కుటుంబాన్ని పరామర్శించిన..
వ్యవసాయశాఖ మంత్రి పోచారం శ్రీనివాస్‌రెడ్డి



మండలంలోని బొంతపల్లి గ్రామానికి చెందిన పన్యాల విష్ణువర్ధన్‌రెడ్డి అనారో గ్యంతో డిసెంబర్ 23వ తేదీన మృతి చెందాడు. ఈ మృతుడి కుటుంబం రా ష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి పోచారం శ్రీనివాస్‌రెడ్డికి సమీప బంధువు కావ డంతో బుధవారం మంత్రి బొంతపల్లికి వచ్చి మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

- గుమ్మడిదల

'గుడ్లగూబ'పై చిత్రలేఖన పోటీలు

జిన్నారం : మండలంలోని బొల్లారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం చిత్రలేఖన పోటీలు నిర్వహించారు. మార్చి మొదటి వారంలో అమెరికాలోని హోస్టన్‌లో జరిగే అంతర్జాతీయ గుడ్లగూబ ఉత్సవం సందర్భంగా పాఠశాలలో 'గుడ్లగూబ'పై చిత్రలేఖన పోటీని పాఠశాలలో నిర్వహించినట్లు గైడ్ ఉపాధ్యాయుడు అడ్డాడ శ్రీనివాస్‌రావు తెలిపారు. విద్యార్థులు గీసిన చిత్రాలను అమెరికాకు పంపుతామన్నారు. ఫలితాలు ఫిబ్రవరిలో వెలువడుతాయన్నారు. పోటీలో పాల్గొన్న వారందరికీ ప్రశంస పత్రాలు లభిస్తాయన్నారు. పోటీలు హెచ్ఎం మాణిక్‌రెడ్డి పర్యవేక్షణలో నిర్వహించామన్నారు.



విద్యార్థులు వేసిన చిత్రాలు

Who is sitting opposite to F ?

For Feedback...
vijetha.nt@gmail.com
విజేత
Bank Specialist Officers Exam Special

Model Paper

Directions (1-5): In the following questions, the symbols $, %, @, © and * are used with the following meaning as illustrated below:
'P % Q' means 'P is neither greater than nor smaller than Q'.
'P $ Q' means 'P is neither smaller than nor equal to Q'.
'P © Q' means 'P is neither greater than nor equal to Q'.
'P * Q' means 'P is not greater than Q'.
'P @ Q' means 'P is not smaller than Q'.
Now in each of the following questions, assuming the given statements to be true, find which of the three conclusions I, II and III given below them is/are definitely true and give your answer accordingly.

Q1. Statements: V © K, K @ B, B $ M
Conclusions:
I. V © BII. M © KIII. M © V
(a) None is true (b) Only I is true (c) Only II is true (d) Only III is true (e) Only II and III are true

Q2. Statements: D * R, R % F, F $ T
Conclusions:
I. F % DII. F $ DIII. T © R
(a) Only I is true (b) Only II is true (c) Only III is true (d) Only either I or II is true (e) Only either I or II and III are true

Q3. Statements: N @ D, D * K, K $ A
Conclusions:
I. K @ NII. A © DIII. N $ A
(a) None is true (b) Only I is true (c) Only II is true (d) Only III is true (e) Only II and III are true

Q4. Statements: K @ T, T $ N, N © R
Conclusions:
I. R $ KII. N * KIII. K $ N
(a) None is true (b) Only I is true (c) Only II is true (d) Only III is true (e) Only II and III are true

Q5. Statements: W % K, K © F, D $ F
Conclusions:
I. D $ KII. D $ WIII. F @ W
(a) Only I and III are true (b) Only I and II are true (c) Only II and III are true (d) All I, II and III are true (e) None of these

Directions (6-10): Study the following arrangement carefully and answer the questions given below:
4 K @ 1 E F © 2 H D % 3 8 B I M 6 * U W Y 5 $ 9 G J # 7 A

Q6. Which of the following is the eighth to the left of the nineteenth from the left end of the above arrangement?
(a) % (b) U (c) D (d) # (e) None of these

Q7. How many such consonants are there in the above arrangement, each of which is immediately preceded by a letter and immediately followed by a number?
(a) None (b) One (c) Two (d) Three (e) More than three

Q8. Four of the following five are alike in a certain way based on their positions in the above arrangement and so form a group. Which is the one that does not belong to that group?
(a) F 2 © (b) J G $ (c) W 5 Y (d) D 3 % (e) 5 9 $

Q9. If all the numbers in the above arrangement are dropped, which of the following will be the fourteenth from the left end?
(a) M (b) % (c) D (d) W (e) None of these

Q10. How many such symbols are there in the above arrangement, each of which is immediately preceded by a letter and immediately followed by a number?
(a) None (b) One (c) Two (d) Three (e) More than three

Directions (11-15): Study the following information carefully and answer the questions given below:
Eight persons, viz A, B, C, D, E, F, G and H are sitting around a circular table facing towards the centre of the table but not necessarily in the same order. Each of them has a different age viz. 21, 32, 19, 25, 27, 33, 20 and 16 but not necessarily in the same order. A, who is16 year old, sits third to the left of E. The one who is 20 year old sits on the immediate right of A. D, who is 32 year old, sits second to the right of B. B does not sit adjacent to E. C, who is 19 year old, sits exactly in the middle of
the one who is 27 year old and the one who is 20 year old. G is 21 year old and sits second to the left of H who is 33 year old.

Q11. Who sitting third to the right of D?
(a) C (b) E (c) G (d) B (e) None of these

Q12.Who is sitting exactly between G and H?
(a) The one who is 27 year old (b) The one who is 32 year old (c) The one who is 25 year old (d) The one who is 21 year old (e) None of these

Q13. Who is sitting opposite to F?
(a) B (b)A (c) C (d) D (e) None of these

Q14. Who is sitting third to the right of a person who is 20 year old?
(a) The one who is 27 year old (b) The one who is 21 year old (c) The one whois 19 year old
(d)The one who is 16 year old (e) None of these

Q15 If G is related to H, and H is related to A, in the same way, F is related to?
(a) A (b) B (c) D (d) E (e) None of these

Directions (16-20): Read the following information carefully and answer the questions given below:
A word and number arrangement machine when given an input line of words and numbers rearranges them following a particular rule and generates stepwise outputs till the arrangement is complete following that rule.Following is an illustration of input and steps of rearrangement till the last step.

Input: he 65 will 17 punish 39 all 23 those 45 kite 42
Step I: 650 he will punish 39 all 23 those 45 kite 42 171
Step II: will 650 he punish 39 23 those 45 kite 42 171 all
Step III: 452 will 650 he punish 39 those kite 42 171 all 233
Step IV: those 452 will 650 punish 39 kite 42 171 all 233 he
Step V: 424 those 452 will 650 punish kite 171 all 233 he 395
Step VI: punish 424 those 452 will 650 171 all 233 he 395 kite
And Step VI is the last step of the input.
As per the rules followed in the above steps, find out the answer to each of the questions given below:
Input: term 75 made 69 by 19 strong 31 from order 49 53

Q16. In which step the elements 'strong from order' found in the same order?
(a) Step I (b) Step II (c) Step III (d) Step VI (e)None of these

Q17. In step IV, which of the following word/number would be at 3rd position to the left of 4th from the right end?
(a) Order (b) 53 (c) made (d) term (e) None of these

Q18. What is the difference of numbers which is obtained by third from left end in step III and the number which is obtained in extreme right in Step I?
(a) 561 (b) 559 (c) 560 (d) 562 (e) 557

Q19. Which of the following would be the step II after arrangement?
(a) 750 term made 69 strong 31 from order 49 53 191 by (b) term 750 made 69 strong 31 from order 49 53 by 191
(c) term 750 made strong 69 31 from order 49 53 191 by (d) term 750 made 69 strong 31 from order 49 53 191 by
(e) None of these

Q20. In step IV, 'strong ' is related to 'term' and '53' is related to 'by'. In the same way '191' is related to?
(a) 692 (b) made (c) from (d) 313 (e) None of these

Directions(21-25): Read the following information and answer the questions that follow:
Seven teachers A, B, C, D, E, F and G are teaching seven subjects History, Geography, Physics, Chemistry, Maths, Biology and English from Monday to Friday. Each teacher teaches a different subject and not more than two subjects are taught on any one of the days. Chemistry is taught by B on Tuesday. D teaches on Friday but neither Geography nor Physics. F teaches History but neither on Thursday nor on Friday. A teaches English on the day on which History is taught. C teaches Maths on Monday. Geography and Chemistry are taught on the same day. G teaches on Thursday.

Q21. English is taught on which day?
(a) Wednesday (b) Monday (c) Tuesday (d) Data inadequate (e) None of these

Q22. Which of the following subjects is taught by 'G'?
(a) Biology (b) Geography (c) Physics (d) Chemistry (e) None of these

Q23. Geography is taught on which day?
(a) Monday (b) Tuesday (c) Wednesday (d) Thursday (e) None of these

Q24. Which subject is taught on Friday?
(a) Physics (b) History (c) Geography (d) Biology (e) None of these

Q25. Which of the following pairs of persons teaches on Tuesday?
(a) B and D (b) A and B (c) B and F (d) B and E (e) None of these

Directions (26-28): Study the following information carefully and answer the given questions:
P,Q,R,S,T,U,V,W,X and Y are ten members of the family. P is married to Y. Q is daughter of X. Y and X are brothers. T is sister of Q. U is mother in law of P. X is the son of V. R is the mother of T. S is the son of R. W is the mother in law of Y.

Q26.How is P related to W?
(a) Uncle (b)Aunt (c) Father (d) Mother (e) Daughter

Q27.How many female members are there in the family?
(a) Six (b) Five (c) Three (d) Two (e) Seven

Q28.How is U related to Q?
(a) Grandfather (b) Sister (c) Grandmother (d) Mother(e) Daughter

Direction (29-30): Study the following information carefully and answer the given questions:
Shobha goes 5 km west from point P and then she take right turn and walk 4km . Again she take right turn and walk 10 km and reach point Q. From Q she take left turn and walk 3km. Again she take left turn and walk 4km and reach point R. From R she walk 7km south and reach point S.

Q29. What is distance between P and S?
(a) 1m (b) 2km (c) 3km (d) 1km (e) None of these

Q30. Point P is in which direction with respect to point R?
(a) South-West (b) North-west (c) West (d)Can not determine (e) None of these

Directions (31–35): In each question below are given some statements followed by two conclusions numbered I and II.
You have to take the given statements to be true even if they seem to be at variance with commonly known facts. Read all the conclusions and then decide which of the given conclusions logically follows from the given statements, disregarding commonly known facts. Give answer

G.RamaKrishna
Reasoning Faculty
Raghavendra Coaching Centre,
Ameerper, Hyd
9247345095



(a) If only conclusion I follows. (b) If only conclusion II follows. (c) If either conclusion I or II follows.
(d) If neither conclusion I nor II follows. (e) If both conclusions I and II follow.

Q31. Statements:
Some light is green. No green is tree. Some tree is pen.
Conclusions:
I. Some light is not tree. II. All tree being light is possibility.

Q32.Statements:
All mouse is laptop. Some laptop is sony.
No sony is xiomi.
Conclusions:
I. Some mouse is sony. II. Some mouse is not xiomi.

Q33.Statements:
Some rural is gramin. All gramin is bank. No gramin is gomti.
Conclusions:
I. Some rural is not gomti. II. No bank is gomti.

Q34.Statements:
Some kashi is baroda. All kashi is prathma. No baroda is aryavart.
Conclusions:
I. All aryavart being prathma is possibility. II. All kashi being prathma is possibility.

Q35.Statements:
Some jeans is shirt. Some shirt is red. All red is light.
Conclusions:
I. Some jeans are red. II. All light being red is a possibility.

Directions (36-40): Study the information and answer the following questions:
In a certain code language
"house are expected thinks" is coded as " 5JG 7DV 2QZ 4RS"
"criticism helps and policy" is coded as " 5BK 2MZ 4OS 8RX "
"opposition leader said about" is coded as " 4TZ 3HH 5DO 9NL "

Q36. What is the code for 'government' in the given code language?
(a) 7MT (b) 9NT (c) 9JT (d) 9MT (e)None of these

Q37. What is the code for 'speaks' in the given code language?
(a) 15JH (b) 5KH (c) 5JI (d) 5PH (e)None of these

Q38. What is the code for 'chair' in the given code language?
(a) 4HX (b) 13HX (c) 3IX (d) 3HD (e)None of these

Q39.What is the code for 'argument' in the given code language?
(a) 7NZ (b) 17MZ (c) 7MZ (d) 7MO (e)None of these

Q40. What is the code for 'immediately' in the given code language?
(a) 9KR (b) 10KR (c) 10LR (d) 11KR (e)None of these

KEY
1-C 2-E 3-A 4-D 5-B 6-A 7-C 8-B 9-D 10-E 11-A 12-C 13-A 14-B 15-D 16-C 17-A 18-B 19-D 20-D 21-A 22-C 23-B 24-D 25-D 26-E 27-A 28-C 29-D 30-A 31-E 32-D 33-A 34-A 35-B 36-D 37-E 38-A 39-C 40-B

World Economic Forum invites KTR

- Industries Minister KT Rama Rao has been invited by the World Economic Forum (WEF) to take part in its annual meeting. The meeting is expected to see about 2,000 members participating from across the world. They include researchers working to usher in fourth industrial revolution, policy makers and businessmen. The event will also be attended by science and technology, innovation, electronics and communications and IT Ministers. The forum has asked Rao to speak on the efforts being made to make Hyderabad a startup capital, implementation of water and broadband grid under the Mission Bhagiratha.

For Feedback...
vijetha.nt@gmail.com

విజేత

The new director of SFIO is ?

Current Affairs

Raghunath Pavan Kumar
Kautilya careers,
Hyderabad





For All Competitive exams

1) In which state, the 171st Araadhanai Music Festival (AMF) has started?
a. Tamilnadu b. Karnataka
c. Kerala d. Andhra Pradesh

2) The new Foreign Secretary of India is..?
a. Priya Purushottam
b. Vijay Keshav Gokhale
c. Anjana Chaturvedi
d. Manohar Mehta

3) Shiv Kapur has won the Royal Cup at Pattaya recently. He is a … ?
a. Badminton player b. Cricketer
c. Golfer d. Squash player

4) Which state has become second state in the North East after Sikkim to achieve the status as Open Defecation Free (ODF) state?
a. Andhra Pradesh b. Nagaland
c. Tripura d. Arunachal Pradesh

5) The mini-ministerial meeting of WTO members from both rich and developing nations will be hosted by which country in February 2018 to revitalize the multi-lateral trade body?
a. India b. Australia
c. Norway d. Bhutan

6) Name the country that has launched the world's largest human genome research project ?
a. Japan b. China
c. Bhutan d. India

7) Uttar Pradesh will be the theme state for which edition of Surajkund International Crafts fair?
a. 30th b. 31st c. 32nd d. 34th

8) Jitu Rai , won gold in men's senior 50m pistol event at which edition of National Shooting Championships Competition (NSCC-2017)?
a. 59th b. 60th c. 63rd d. 61st

9) Which country has officially confirmed withdrawal from United Nations Educational, Scientific and Cultural Organization (UNESCO) after USA recently?
a. Israel b. Iran
c. Italy d. India

10) The new President of the Indian Council of Cultural Relations (ICCR) is ….?
a. Vijay kumar
b. Vinay Sahasrabuddhe
c. Vinod Kaparti
d. Varun Kambhapati

11) Which anniversary of First Flag Hoisting Day has celebrated in Andaman and Nicobar Islands on December 30, 2017?
a. 70th b. 71st c. 74th d. 78th

12) Among the following, who has been named as the Globe Soccer's Best Player for the year 2017?
a. Lionel Messi b. Franck Ribéry
c. Micheal missey d. Christiano Ronaldo

13) Viswanathan Anand, Indian chess Grand Master , has won ……. in the 2017 World Blitz Chess Championship at Riyadh, Saudi Arabia recently?
a. Bronze b. Silver
c. Gold d. None

14) Which session of the Indian History Congress (IHC) has started at the Jadavpur University campus in Kolkata, recently?
a.77th b.78th c.79th d.80th

15) India's first bitcoin trading app for transacting in virtual currencies will be launched by……?
a. Mercury exchange
b. Jupiter exchange
c. Pluto exchange
d. Neptune exchange

16) As per latest report by CARE Ratings, India's rank on a list of countries with highest Non-performing Assets (NPA) levels is ………..?
a. 2nd b. 3rd c. 4th d. 5th

17) In which state recently, The 25th edition of National Children Science Congress (NCSC-2017) has started ?
a. Gujarath b. Kerala
c. Karnataka d. Sikkim

18) Name the newly appointed joint secretary in Prime Minister's Economic Advisory Council (PMEAC)?
a. Sudhesh jadhav
b. Sumita Misra
c. Amith pardhiv
d. Ankush goel

19) The new director of Serious Fraud Investigation Office (SFIO) is …..?
a. Neeraj chary
b. Sudhesh garg
c. Amardeep Singh Bhatia
d. Naresh shukla

20) Which Bollywood Actress has been named PETA's Person of the Year 2017 ?
a. Deepika padukone
b. Kareena Kapoor
c. Kajal Agarwal
d. Anushka Sharma

21) Who has won women's 25m pistol gold at the 61st National Shooting Championship (NSCC-2017)?
a. Anisa Sayyed
b. Amisha pardhu
c. Ananya Sharma
d. Ankita arora

22) Which veteran singer among the following, has been selected for the prestigious 2017 Harivarasanam award, instituted by the Kerala government?
a. Janaki b. Chitra
c. Susheela d. Shreya Ghoshal

Lok Sabha passes triple talaq bill

- Lok Sabha Passed the triple talaq Bill on 28th December. The Muslim Women (Protection of Rights on Marriage) Bill, 2017, which prohibits divorce by pronouncing instant talaq, or talaq-e-biddat, was passed. The bill allows the victim to approach a magistrate to seek "subsistence allowance" for herself and minor children. All kinds of instant triple talaq - spoken, in writing or by electronic means, such email, text message or WhatsApp - would be illegal and void.



23) The new Director General of Narcotics Control Bureau (NCB) is ………….?
a. Mandeep shukla b. Ajay verma
c. Abhay d. Abhuday

24) According to the report " 2018 World Economic League Table", which country will overtake the United Kingdom and France in 2018 to become the world's fifth-largest economy in terms of the United States dollar.?
a. China b. Japan
c. Myanmar d. India

25) Which Smart phone manufacturer has recently launched its 'Bill Payments' on its flagship payments service , in partnership with Axis Bank. ?
a. Samsung b. Micromax
c. Redmi d. None

26) The well-known Indian author, an inspirational speaker and storyteller, has been felicitated by the Writers and Publishers of Sri Lanka in Colombo for his contribution to children's literature. Name him/her?
a. Parthasarathy
b. Ramendra Kumar
c. Rajendra kumar
d. Raghunatha chary

27) President Ram Nath Kovind has formally inaugurated the 100th annual conference of Indian Economic Association (IEA) at Acharya Nagarjuna University (ANU).In which state the university is?
a. Andhra Pradesh
b. Tamilnadu
c. Telengana
d. Karnataka

28) The 2018 ASEAN-India Pravasi Bharatiya Divas was celebrated in … ?
a. Paris b. Singapore
c. London d. Hongkong

29) In which country, The world's tallest and longest glass floor bridge has been opened?
a. Japan b. Bangladesh
c. China d. India

30) India's first runway on 'Sea Bridge' will come up in which state/UT?
a. Puducherry
b. Andaman and nicobar
c. Delhi
d. Lakshadweep

ANSWERS

1-a	2-b	3-c	4-d	5-a	6-b
7-c	8-d	9-a	10-b	11-c	12-d
13-a	14-b	15-c	16-d	17-a	18-b
19-c	20-d	21-a	22-b	23-c	24-d
25-a	26-b	27-a	28-b	29-c	30-d

మహిళలకు ఆదర్శం సావిత్రిబాయి పూలే

- విద్య ద్వారానే అభివృద్ధి సాధ్యం
- మహనీయుల బాటలో నడుచుకోవాలి
- ఎమ్మెల్యే చింతా ప్రభాకర్

సంగారెడ్డి టౌన్/ చౌరస్తా : మహిళలందరికీ సావిత్రిబాయి పూలే ఆదర్శమని ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ కొనియాడారు. బుధవారం పట్టణంలోని ట్రాన్స్ కో కార్యాలయం ఎదుట సావిత్రిబాయి పూలే 187వ జయంతిని పురస్కరించుకుని ఆమె విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ భారతదేశంలోనే 1848లో మొట్టమొదటి మహిళా టీచర్ సావిత్రిబాయి పూలే అన్నారు. నాడు మహిళలకు చదువు నేర్పించేందుకు ఎవరు సిద్ధంగా లేరని, ఆ సమయంలో విద్యద్వారానే సమాజ అభివృద్ధి జరుగుతుందని తలంచిన మహాత్మా జ్యోతిబాపూలే తన భార్య సావిత్రిబాయి పూలేకు చదువును నేర్పించి టీచర్‌ను చేయించారన్నారు. మహిళలు చదువుకోవాలంటే పురుషుల నుంచి ఎన్నో అభ్యంతరాలు ఎదురయ్యేవని, నాటి సమాజంలో ఎవరు కూడా మహిళల చదువుకు సహకరించలేదన్నారు. ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొని సావిత్రిబాయి పూలే మహిళలకు చదువు నేర్పిందని కొనియాడారు. అదే విధంగా అప్పటి సమాజంలో అంటరానితనం, అస్పృశ్యత ఎక్కువగా ఉండేదని, వాటిని పారద్రోలేందుకు చదువు ఒక్కటే పరిష్కారమని భావించి మహిళలకు చదువు నేర్పించారన్నారు. విద్య నేర్చుకుంటేనే సమాజంపై అవగాహన కలుగుతుందని, తప్పనిసరిగా నేటి సమాజంలోని మహిళలు కూడా విద్యను నేర్చుకోవాలన్నారు. మహనీయుల ఆశయాలను కొనసాగించేందుకు తనవంతు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రాన్స్ కో ఏడీ ప్రేమ్‌కుమార్, అశోక్, టీఆర్ఎస్వీ జిల్లా కో ఆర్డినేటర్ రాజేందర్ నాయక్, టీఆర్ఎస్ కంది మండల అధ్యక్షుడు చిల్వేరి ప్రభాకర్, నాయకులు మల్లేశం, జలాలొద్దీన్‌బాబా, జలేందర్‌రావు, వాజీద్, శ్రావణ్‌రెడ్డి, ఎస్సీసెల్ పట్టణ అధ్యక్షుడు ప్రవీన్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.



కార్యక్రమంలో మాట్లాడుతున్న కూన వేణుగోపాల్

ఆయుధ కర్మాగారంలో...

కంది మండల పరిధిలోని ఆయుధ కర్మాగారంలో సావిత్రి పూలే జయంతి వేడుకలను నిర్వహించారు. ఓడీఎఫ్ ఓబీసీ ఉద్యోగుల సంఘం, ఏఐడీఈఎఫ్, బీఎంఎస్, ఐఎన్‌టీయూసీ, ఓఎఫ్‌ఆర్ఈయూ సంఘాల ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఓబీసీ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు తాటిపల్లి పాండు మాట్లాడుతూ పార్లమెంటులో మహిళా బిల్లును ప్రవేశపెట్టాలని కోరారు. మహిళా బిల్లును ఆమోదించి 50శాతం సబ్ కోటాను కేటాయించాలని ఈ సందర్భంగా ప్రతిన పూనారు. అనంతరం ఓబీసీ సంఘం ఆధ్వర్యంలో తెలుగు మాధ్యమ పాఠశాలల్లోని బాలికలకు పెన్నులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ ఉద్యోగుల సంఘం లైజన్ ఆఫీసర్ విశ్వనాథం, వర్కింగ్ ప్రెసిడెంట్ జి.యాదగిరి, ఉపాధ్యక్షుడు నారాయణ, జాయింట్ సెక్రెటరీ వెంకటస్వామి, నాగేశ్వర్, వీరేశం, లక్ష్మయ్య, లక్ష్మినారాయణ, ఎన్.లక్ష్మయ్య, బాలనర్సయ్య, మల్లేశం, ప్రభు, మల్లికార్జున్‌రెడ్డి, దామోదర్‌రెడ్డి, బషీర్, రవి, రమేశ్, బాలాజీ, ఆయా సంఘాల నాయకులు పాల్గొన్నారు.



సావిత్రిబాయి పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే చింతా ప్రభాకర్



సావిత్రిబాయి పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పిస్తున్న మంజీరా స్పోర్ట్స్ క్లబ్ సభ్యులు

తారా కళాశాలలో...

స్థానిక తారా ప్రభుత్వ డిగ్రీ, పీజీ కళాశాలలో సావిత్రీబాయి పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ రాజేందర్‌కుమార్ సావిత్రిబాయి పూలే చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళల కోసం పోరాటం చేసిన ధీర వనిత సావిత్రిబాయి పూలే అని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ మోహన్‌రావు, అధ్యాపకులు కిషన్, రవి, యాదగిరి, విద్యాసాగర్, జ్యోత్స్న, నిఖత్ అంజుమ్, రత్నప్రభ, లావణ్య, అనసూయ, రజితాదేవి, దేవవాణి, దీప్తి తదితరులు పాల్గొన్నారు.

మంజీరా స్పోర్ట్ క్లబ్ ఆధ్వర్యంలో...

సావిత్రిబాయి పూలే 187వ జయంతిని పురస్కరించుకుని మంజీరా స్పోర్ట్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించారు. పట్టణంలోని ట్రాన్స్ కో కార్యాలయం ఎదుట సావిత్రిబాయి పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు మాణయ్య, ప్రధాన కార్యదర్శి విఠల్, ఆర్గనైజింగ్ కార్యదర్శి మచ్చేందర్, చీఫ్ అడ్వైజర్ శ్రీనివాస్‌కులకర్ణి, నాయకులు నవాజ్, ప్రభాకర్, ఆంజనేయులు, బ్రహ్మం తదితరులు పాల్గొన్నారు.

మహిళా డిగ్రీ కళాశాలలో...

స్థానిక మహిళా ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన యువజన సంఘాల సమితి రాష్ట్ర అధ్యక్షుడు కూన వేణుగోపాల్ మాట్లాడుతూ ప్రభుత్వం సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను అధికారికంగా నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ అనిత, దళిత సంఘాల నాయకుడు మల్లయ్య, అధ్యాపకులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

మెరుగైన వైద్య సేవలు పొందండి

ఎమ్మెల్యే చింతా ప్రభాకర్



లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యే చింతా ప్రభాకర్

సదాశివపేట : ముఖ్యమంత్రి సహాయనిధి పథకం ద్వారా మెరుగైన వైద్య సేవలు పొందాలని ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ పేర్కొన్నారు. బుధవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సంగారెడ్డి, కంది, కొండాపూర్, సదాశివపేట మండలాలకు చెందిన 63మందికి రూ. 19లక్షల 62వేల 500ల సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఎమ్మెల్యే అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వివిధ రకాల వ్యాధులతో దవాఖానలో చికిత్స పొందుతూ సీఎంఆర్ఎఫ్ పథకానికి దరఖాస్తు చేసుకున్న వారికి ప్రభుత్వం నిధులు మంజూరి చేసిందన్నారు. ఈ పథకం ద్వారా మెరుగైన వైద్యం చేయించుకుని ఆరోగ్యవంతులై తమ కుటుంబ సభ్యులతో ఎంతోమంది సంతోషంగా జీవితాలు గడుపుతున్నారని తెలిపారు. దీర్ఘకాలిక ప్రాణాంతక వ్యాధులతో కొట్టుమిట్టాడుతున్న వారి ఎంతోమంది జీవితాల్లో సీఎంఆర్ఎఫ్ పథకం వెలుగు నింపి ఆదుకున్నదని వివరించారు. సమయానికి డబ్బులు లేక పూర్తిస్థాయిలో వైద్యం పొందలేక చాలా మం ది చనిపోయారని వారి కుటుంబాలు ఆగమ్యగోచరంగా మారిన దాఖలాలున్నాయన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాడ్డాక ముఖ్యమంత్రి కేసీఆర్ రోగాలు బాగు చేసుకునేందుకు ఎంత డబ్బు అయిన ఖర్చుకు వెనకాడకుండా నిధులు కేటాయిస్తున్నారని తెలిపారు. ఎవరైనా ఆర్థిక ఇబ్బందులతో రోగాలను నిర్లక్ష్యం చేయకుండా సీఎంఆర్ఎఫ్ పథకం ద్వారా మెరుగైన వైద్యం చేయించుకుని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కొండాపూర్ ఎంపీపీ విఠల్, కంది ఎంపీటీసీ కృష్ణగౌడ్, జడ్పీ కో-ఆప్షన్ సభ్యుడు అమీనొద్దీన్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ అంజనేయులు, సంగారెడ్డి, సదాశివపేట, కంది, కొండాపూర్ మండలాల టీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, పట్టణ ప్రధాన కార్యదర్శి ఎర్రోళ్ల చిన్న, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సృజనాత్మక ప్రదర్శన

సంగారెడ్డి చౌరస్తా : విద్యార్థుల్లో దాగిఉన్న సృజనాత్మకథను వెలికితీసేందుకు జిల్లా సైన్స్ కేంద్రం వేదికగా పని చేస్తున్నదని జిల్లా సైన్స్ అధికారి విజయ్‌కుమార్ తెలిపారు. ఈ నెల 8వ తేదీ వరకు జిల్లాలోని ఉర్దూ మాధ్యమ పాఠశాలల విద్యార్థులు జిల్లా సైన్స్ కేంద్రాన్ని సందర్శించేందుకు అనుమతించడం జరిగిందన్నారు. బుధవారం జహీరాబాద్ జడ్పీహెచ్ఎస్ విద్యార్థులు సంగారెడ్డి బైపాస్ రోడ్డులోని జిల్లా సైన్స్ కేంద్రాన్ని సందర్శించారు. సైన్స్ కేంద్రంలోని ఆయా విజ్ఞాన ప్రదర్శనలను తిలకించారు. ఈ సందర్భంగా విజయ్‌కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు తమలో దాగి ఉన్న ప్రతిభను ప్రదర్శన రూపంలో చూపించాలని సూచించారు. కొత్తకొత్త ఆలోచనలతో కొంగొత్త ప్రదర్శనలకు బాటలు వేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



ప్రదర్శన వివరాలు తెలియజేస్తున్న సైన్స్ అధికారి విజయ్‌కుమార్

యువ తరంగం షురూ..

సంగారెడ్డి చౌరస్తా : డిగ్రీ స్థాయిలో క్రీడలతో పాటు విద్యార్థులలో దాగిఉన్న నైపుణ్యాంశాలను వెలికితేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం గత ఏడాది నుంచి నిర్వహిస్తున్న యువతరంగం పోటీలు ప్రారంభమయ్యాయి. బుధవారం జిల్లాలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లో క్రీడాకారులను ఎంపిక చేశారు. కబడ్డీ, ఖోఖో, చెస్, పరుగు పందెం, షాట్‌పుట్, జావలింగ్‌త్రో, వాలీబాల్ వంటి క్రీడల్లో బాలబాలికలను కళాశాల స్థాయిలో ఎంపిక చేశారు. కళాశాల స్థాయిలో ఆయా క్రీడల్లో ఎంపికైన విద్యార్థులు క్లస్టర్ స్థాయిలో జరిగే యువతరంగం పోటీలలో పాల్గొంటారు. ఈ క్రమంలో బుధవారం స్థానిక తారా ప్రభుత్వ కళాశాలలో క్రీడాకారులను ఎంపిక చేశారు. ఆయా పోటీలను ప్రారంభించి న కళాశాల ప్రిన్సిపాల్ రాజేందర్‌కుమార్ క్రీడల్లో రాణించాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మహిళా కళాశాల పీడీ జనార్దన్, అధ్యాపకులు శంకర్‌కుమార్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



క్రీడాకారులతో కరచాలనం చేస్తున్న ప్రిన్సిపాల్ రాజేందర్‌కుమార్

చెప్పు, డప్పు కార్మికులకు పింఛన్ ఇవ్వాలి

సంగారెడ్డి చౌరస్తా : చెప్పు, డప్పు కార్మికులకు రూ. 2వేల పింఛన్ ఇవ్వాలని మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు ముక్కగల్ల విష్ణు మాదిగ కోరారు. బుధవారం ఆ సంఘం ఆధ్వర్యంలో జేసీ వాసం వెంకటేశ్వర్లుకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరారు. ఏబీసీడీ వర్గీకరణ గురించి అఖిల పక్షాన్ని ఏర్పాటు చేసి అన్ని పార్టీలతో పార్లమెంటులో వర్గీకరణ బిల్లు ఆమోదం అయ్యేలా వత్తిడి చేయాలని విజ్ఞప్తి చేశారు. జేసీని కలిసిన వారిలో ఆ సంఘం నాయకులు ఆరెగల్ల నర్సింలు, మైసగల్ల గంగారం, అల్లారం రత్నయ్య, ఎలుక రాములు, పల్లెకిష్టయ్య, తదితరులు పాల్గొన్నారు.



జేసీకి వినతి పత్రం అందజేస్తున్న మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి నాయకులు

ఆర్థిక శాస్త్రంలో ఎదగాలి

సంగారెడ్డి చౌరస్తా : విద్యార్థులు ఆర్థిక శాస్త్రంలో రాణించాలని స్థానిక తారా ప్రభుత్వ డిగ్రీ, పీజీ అటానమస్ కళాశాల ప్రిన్సిపాల్ రాజేందర్ కుమార్ పిలుపునిచ్చారు. బుధవారం కళాశాల ఆర్థిక విభాగం ఆధ్వర్యంలో ఎంఏ పీజీ విద్యార్థులు ప్రెషర్స్ డే వేడుకలు నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన ప్రిన్సిపాల్ రాజేందర్‌కుమార్ విద్యార్థులనుద్దేశించి మాట్లాడారు. కళాశాలల్లో ఉన్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకుని ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆకాంక్షించారు. అంతకుముందు కళాశాల వైస్ ప్రిన్సిపాల్ మోహన్‌రావు, అధ్యాపకులు కరుణాకర్, జోత్స్న, అనసూయ, కిషన్, రవి, శంకర్‌కుమార్, విద్యాసాగర్‌లు మాట్లాడుతూ దేశంలో ఆర్థిక శాస్త్రం చదివి మహోన్నత స్థానాలకు ఎదిగిన మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్, ప్రొఫెసర్ జయశంకర్‌సార్‌ల స్ఫూర్తిగా ఆ రంగంలో రాణించాలని ఆకాంక్షించారు. అనంతరం విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.

నారాయణఖేడ్

ntnews.com ntsangareddy.com

సావిత్రిబాయి పూలే సేవలు ఆదర్శనీయం

నారాయణఖేడ్, నమస్తే తెలంగాణ: నారాయణఖేడ్ మహాత్మా జ్యోతిబాయి పూలే బీసీ బాలుర గురుకుల పాఠశాలలో బుధవారం సావిత్రిబాయిపూలే 187వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా సావిత్రిబాయిపూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. బీసీ జేఏసీ జిల్లా అధ్యక్షుడు పత్తిరి రామకృష్ణ మాట్లాడుతూ తొలి ఉపాధ్యాయురాలిగా సావిత్రిబాయిపూలే ఆదర్శవంత మైన సేవలందించడమే కాకుండా రచయిత్రిగా, సంఘ సంస్కర్తగా సమాజంలో చైతన్యం తెచ్చేందుకు ఆమె చేసిన కృషి ఎనలేనిదని కొనియాడారు. కార్యక్రమంలో బీసీ జేఏసీ బాధ్యులు మశ్చేందర్, సుధాకర్, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

నారాయణఖేడ్ మండలంలో...

నారాయణఖేడ్ టౌన్: భారత తొలి ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే అని మండల విద్యాధికారి విశ్వ నాథ్ అన్నారు. బుధవారం నారాయణఖేడ్ ఎంపీడీవో కార్యాలయంలో సావిత్రిబాయి పూలే187 జయంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు కాశి నాథ్ జాదవ్, పడపతి నరేశ్, భూమయ్య, విఠల్, రవింద‌ర్ యాదవ్, ఆదాం, జగదీశ్, అశోక్, లావణ్య, పవిత్రవాణి, మంగబాయి, మమత, దివ్య, లలిత, శోభ రాణి, సునిత, శ్వేత, అన్నపూర్ణ పాల్గొన్నారు.

కంగ్టిలో...

కంగ్టి: మండలకేంద్రమైన కంగ్టితో పాటు ముర్కుంజల్ గ్రామంలో బుధవారం సావిత్రి బాయిపూలే జయంతిని జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. స్థానిక గిరిజన గురుకుల పాఠశాలలో జయంతి వేడుకలు ముగిశాయి. గత వారం రోజుల నుంచి పాఠశాల విద్యార్థులకు వ్యాసరచన, ఉపన్యాస తదితర పోటీలు నిర్వహించారు. ఇందులో ఉత్తమ ప్రతిభ కనబరచిన విద్యార్థులకు పాఠశాల ప్రిన్సిపాల్ చిన్నయ్య నాయుడు బహుమతులను అందజేశారు. అదే విధంగా ముర్కుంజల్ గ్రామంలో తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో సావిత్రి బాయి పూలే జయంతిని నిర్వహించారు. కార్యక్రమంలో తెలంగాణ జాగృతి మండల కన్వీనర్ జ్ఞానేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

మనూరులో...

మనూరు: మనూరు, నాగల్‌గిద్ద మండలాల పరిధిలోని పలు పాఠశాలలో సావిత్రి బాయిపూలే 187వ జయంతి ఉత్సవాలు బుధవారం ఘనంగా నిర్వహించారు. కేజీబీవీలో సావిత్రి బాయి పూలే చిత్ర పటానికి పూలమాల వేసి జయంతి వేడుకలు నిర్వహించారు. మనూరు ప్రభుత్వ కళాశాలలో సావిత్రిబాయి పూలే జన్మదిన వేడుకలతో పాటు నూతన సంవత్సర వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ హృషికేశ్ కేక్ కట్ చేసిన అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



సిర్గాపూర్: ఎస్టీ గురుకులంలో సావిత్రిబాయి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న జడ్పీటీసీ

సిర్గాపూర్‌లో...

సిర్గాపూర్: భారత తొలి మహిళా ఉపాధ్యాయురాలైన సావిత్రిబాయి పూలే విద్యా ఉద్యమ కర్త అని ఆమె సేవలు మరువరానివని తహసీల్దార్ చంద్రకళ, జడ్పీటీసీ గుండుస్వప్న అన్నారు. బుధవారం సిర్గాపూర్ ఎస్టీ బాలికల గురుకులంలో సావిత్రిబాయిపూలే 187వ జయంతి ఉత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. స్థానికంగా గత ఆరు రోజుల నుంచి నిరంతరంగా వారోత్సవ కార్యక్రమాలు కొనసాగాయి. ఈ సందర్భంగా జడ్పీటీసీ స్వప్న, తహసీల్దార్, ఎంఈవో శంకర్, ఎంపీటీసీ సంజీవ్‌రావు కలిసి మాతా సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూజలు చేసి, పూలు సమర్పించి నివాళులర్పించారు. ఇదే విధంగా నల్లవాగు గురుకులంలో ప్రిన్సిపాల్ మేవాబాయి ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు జరుపుకున్నారు. కార్యక్రమంలో ఎంఈవో శంకర్, ఎంపీటీసీ సంజీవ్‌రావు, ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్‌రావు, ఉపాధ్యాయులు జమీల్, ప్రభాకర్ పీఈటీ గీత తదితరులున్నారు.



ఖేడ్: జయంతిలో పూలమాల వేస్తున్న బీసీ జేఏసీ నేత



కంగ్టి: సావిత్రి బాయి పూలే చిత్రపటానికి నివాళులర్పిస్తున్న తెలంగాణ జాగృతి సభ్యులు

తిరుమల పాదయాత్రికులకు ఘన సన్మానం



తిరుపతికి పాదయాత్రగా వెళ్లి వచ్చిన వారిని సన్మానిస్తున్న ఎమ్మెల్యే

నారాయణఖేడ్, నమస్తే తెలంగాణ: పవిత్ర పుణ్యక్షేత్రమైన తిరుమల తిరుపతికి పాదయాత్రగా వెళ్లి శ్రీవారిని దర్శించుకుని తిరిగి వచ్చిన నారాయణఖేడ్‌కు చెందిన పలువురిని బుధవారం స్థానిక ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్‌రెడ్డి శాలువాలు, పూలమాలలతో సన్మానించారు. డిసెంబర్ 29న వైకుంఠ ఏకాదశి రోజు తిరుపతిలో శ్రీవారిని దర్శించుకునే నిమిత్తం పక్షం రోజుల ముందే 19 మంది భక్తులు నారాయణఖేడ్ నుంచి బయల్దేరి వైకుంఠ ఏకాదశికి ఒకరోజు ముందు తిరుమల చేరుకుని ఏకాదశి రోజు శ్రీవారిని దర్శించుకున్నారు. ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి వారిని కలుసుకుని అభినందించడంతో పాటు వారిని సన్మానించారు. వెంకటరమణారెడ్డి, పరమేశ్, ప్రతాప్‌రెడ్డి, రమేశ్‌రెడ్డి తదితరులు ఎమ్మెల్యే సన్మానించినవారిలో ఉన్నారు.

నేడు తెలుగు దస్తూరిపై మండలస్థాయి పోటీ

కల్హేర్: తెలుగు దస్తూరిపై మండల స్థాయి పోటీని 4వ తేదీన స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించనున్నట్టు ఎంఈవో శంకర్ బుధవారం తెలిపారు. మండలంలోని మూడు ప్రాథమికోన్నత, ఏడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న 6,7వ తరగతి విద్యార్థులకు పోటీ నిర్వహిస్తామన్నారు. 4న మండల స్థాయి, 8వ తేదీన డివిజన్ స్థాయి, 10వ తేదీన జిల్లా స్థాయి పోటీలు జరుగుతాయన్నారు. మండల స్థాయి, డివిజన్ స్థాయి పోటీలు ఉదయం 10.30నుంచి 11.30వరకు జిల్లా స్థాయిలో మధ్యాహ్నం 2.30నుంచి 3.30వరకు ఉంటుందన్నారు. మండలస్థాయిలో నలుగురిని ఎంపిక చేసి డివిజన్ స్థాయికి పంపిస్తామని, డివిజన్ స్థాయి నుంచి 8మంది విద్యార్థులు జిల్లా స్థాయి పోటీలో పాల్గొంటారన్నారు. పోటీలో విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొనేలా చూడాలని ప్రధానోపాధ్యాయులకు ఆయన సూచించారు.

పోలీసుల ఆధ్వర్యంలో స్వచ్ఛభారత్



స్వచ్ఛభారత్‌లో పాల్గొన్న పోలీసులు, స్థానికులు

నారాయణఖేడ్, నమస్తే తెలంగాణ: నారాయణఖేడ్ ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో గల పిచ్చిమొక్కలు, ముళ్లపొదలను తొలగించేందుకు బుధవారం స్థానిక సీఐ వెంకటేశ్వర్‌రావు, ఎస్‌ఐ నరేందర్, ఆర్టీసీ డీఎం విజయ్‌కుమార్‌ల ఆధ్వర్యంలో స్వచ్ఛభారత్ కార్యక్రమం నిర్వహించారు. చాలా కాలంగా బస్టాండ్‌లోకి బస్సులు వెళ్లకపోవడంతో నిరుపయోగంగా ఉన్న బస్టాండ్‌తో పాటు ప్రాంగణం పూర్తిగా అపరిశుభ్రంగా తయారు కావడమే కాకుండా ఆవరణలో పిచ్చిమొక్కలు, ముళ్లపొదలు పెరిగాయి. అయితే బస్టాండ్ పునరుద్ధరణ చర్యల్లో భాగంగా గత కొన్ని రోజుల నుంచి అన్ని రూట్ల బస్సులు తప్పనిసరిగా బస్టాండ్ నుండి రాకపోకలు సాగించాలనే దిశగా పోలీసు అధికారులు, ఆర్టీసీ అధికారులు సంయుక్తంగా అవసరమైన చర్యలు తీసుకోవడంతో ప్రయాణికులకు అసౌకర్యం కలుగకుండా ఉండేందుకు చర్యలు చేపట్టారు. నీటి వసతి కల్పించడంతో పాటు బస్టాండ్‌లోని మరుగుదొడ్లు, మూత్రశాలలను తిరిగి పూర్తి స్థాయిలో పునరుద్ధరించే పనులు చేపడుతున్నారు. కార్యక్రమంలో ఆర్టీసీ మార్కెటింగ్ సెల్ ఇన్‌చార్జి పాండు, పోలీసు సిబ్బంది, ఆర్టీసీ సిబ్బంది, ప్రైవేట్ వాహన డ్రైవర్లు, స్థానికులు పాల్గొన్నారు.

పొరపాటున ఫినాయిల్ తాగి వాచ్‌మెన్ మృతి

నారాయణఖేడ్, నమస్తే తెలంగాణ: స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో నైట్ వాచ్‌మెన్‌గా పనిచేస్తున్న వెంకటాపూర్ పరిధిలోని కిషన్‌నాయక్ తండాకు చెందిన హీరుసింగ్(42) తాగునీరనుకుని పొరపాటున ఫినాయిల్ తాగి అస్వస్థతకు గురై దవాఖానలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. ఎస్‌ఐ నరేందర్ కథనం ప్రకారం.. 1వ తేదీన తండాలోని తన ఇంట్లో ఉండగా ఛాతిలో నొప్పి వచ్చిన క్రమంలో కాలకృత్యాలు తీర్చుకునేందుకు మరుగుదొడ్డి వెళ్లి దాహం వేస్తుందని అక్కడే ఉన్న ఫినాయిల్‌ను తాగేశాడు. వాంతులు చేసుకుంటుండగా, గమనించిన కుటుంబసభ్యులు నారాయణఖేడ్ సర్కార్ దవాఖానకు తరలించగా వైద్యుల సలహా మేరకు మెరుగైన చికిత్స నిమిత్తం హైదరాబాద్‌లోని ప్రైవేట్ దవాఖానకు తరలించారు. మంగళవారం రాత్రి అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందాడు. భార్య హీరీబాయి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్టు ఎస్‌ఐ వివరించారు. మృతుడికి భార్య, ఇద్దరు కొడుకులు ఉన్నారు.

హీరుసింగ్ మృతికి సంతాపం...

హీరుసింగ్ మృతిపై స్థానిక ఎంపీడీవో బాలయ్య, తెలంగాణ పంచాయతీరాజ్ నాల్గవతరగతి ఉద్యోగుల సంఘం బాధ్యులు వేర్వేరు ప్రకటనల్లో సంతాపం వ్యక్తం చేశారు. సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు చామకూర అంబదాస్, ఇతర బాధ్యులు తిరుమలేశ్, శ్రీనివాస్, అంజయ్య, సిరాజ్‌లు మాట్లాడుతూ ఎంతో అంకితభావంతో విధులు నిర్వహించేవారన్నారు. అంత్యక్రియలకు హాజరై ఆయన కుటుంబసభ్యులను పరామర్శించారు.

సంగంలో గ్రామసభ బహిష్కరణ

సిర్గాపూర్: మండలపరిధిలోని సంగం పంచాయతీలో నిర్వహించిన గ్రామసభను బుధవారం గ్రామస్తులు బహిష్కరించారు. గ్రామాభివృద్ధి పనుల కోసం ఏర్పాటు చేసిన సమావేశం సర్పంచ్ బీమ్లానాయక్ అధ్యక్షతన జరిగింది. పంచాయతీ కార్యదర్శి అభిలాష్ కార్య నిర్వహణ కొనసాగించి మరుగుదొడ్డు, పారిశుద్ధ్యం, తదితర అభివృద్ధి పనులు, సమీక్షిస్తుండగా గ్రామస్తులు అభ్యంతరం వ్యక్తం చేస్తూ ప్రస్తుత గ్రామ కంఠం రికార్డు నమోదు వివరాలు తెలుపాలని పట్టుబట్టారు. నల్లవాగు ప్రాజెక్టు ముంపు గ్రామమైన సంగంను స్థానిక శివారు 48/2 సర్వే నెంబర్‌లో మొత్తం దాదాపు నాలుగున్నర ఎకరాల విస్తీర్ణంలో ఇండ్లు, ప్రభుత్వ పాఠశాల, గ్రామ పంచాయతీ భవనాలు నిర్మించారు. ఈ సర్వే నెంబర్‌లో గ్రామ కంఠం ఇండ్లు, ప్రభుత్వ భవనాలు ఉన్నట్లు రికార్డు పేర్కొంటూ తీర్మానం కాపీ ఇవ్వాలని స్థానిక సభ్యులు, గ్రామస్తులు అడుగగా అందుకు సంబంధిత పంచాయతీకార్యదర్శి అభిలాష్ సరైన సమాధానం చెప్పలేక స్పందించలేదు. ఆయన వైఖరిపై ఆగ్రహించిన గ్రామస్తులు గ్రామసభను బహిష్కరించి ఆందోళనకు దిగారు. ఈ విషయంపై కలెక్టర్, డీపీవోలకు ఫిర్యాదు చేస్తామని ఉప సర్పంచ్ బాలవ్వ, స్థానికులు నాగేందర్ రావు, దత్తురావు, ధర్మానాయక్, మొగులాన్‌సాబ్ తెలిపారు.

పాఠశాల యాజమాన్య కమిటీని బలోపేతం చేయాలి

సిర్గాపూర్: పాఠశాల వనరులను సమృద్ధి పరిచేందుకు పాఠశాల యాజమాన్య కమిటీ ని బలోపేతం చేయాలని మండల విద్యాధికారి, కోర్సు డైరెక్టర్ శంకర్ అన్నారు. బుధవారం స్థానిక హైస్కూల్ కాంప్లెక్స్‌లో మండలంలోని పాఠశాలల హెచ్‌ఎంలు, పాఠశాల చైర్మన్లు, సభ్యులకు సమావేశపరిచి శిక్షణ కార్యక్రమాన్ని చేపట్టారు. ఎంఈవో మాట్లాడుతూ విద్యాభివృద్ధి చెందాలంటే ఎస్‌ఎంసీ పటిష్టంగా ఉండాలన్నారు. పథకాల సక్రమంగా కొనసాగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఆర్పీలున్నారు.

టీఆర్‌ఎస్‌లో ఉద్యమకారులకు సముచిత గౌరవం

నారాయణఖేడ్, నమస్తే తెలంగాణ: తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో భాగస్వాములైన ఉద్యమకారులకు సీఎం కేసీఆర్ సముచిత గౌరవం కల్పిస్తున్నారనే విషయం ఎర్రోళ్ల శ్రీనివాస్‌ను ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్‌గా నియమించడం ద్వారా మరోసారి రుజువైందని జిల్లా ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్, మానిటరింగ్ కమిటీ సభ్యులు రవీందర్‌నాయక్ పేర్కొన్నారు. ఎర్రోళ్ల శ్రీనివాస్‌కు పదవి కట్టబెట్టడాన్ని హర్షిస్తూ బుధవారం నారాయణఖేడ్‌లోని టీఆర్‌ఎస్ కార్యాలయంలో మిఠాయిలు పంచిపెట్టిన అనంతరం ఆయన మాట్లాడారు. ఉద్యమంలో ముందు నిలిచి పోరాడిన ఏ ఒక్కరినీ విస్మరించకుండా సీఎం కేసీఆర్ పదవులు కేటాయిస్తుండడం కార్యకర్తలకు మనోస్థైర్యాన్నిస్తుందన్నారు. ఈ సందర్భంగా ఆయన సీఎం కేసీఆర్, మంత్రి హరీశ్‌రావులకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ నాగ్‌సెట్టి, ఎంపీటీసీ అమ్రియానాయక్, నాయకులు నర్సింహారెడ్డి, మాణిక్‌రెడ్డి, లక్ష్మణ్‌నాయక్, సంతోష్, గురునాథ్, ఉబేద్, రాజునాయక్ పాల్గొన్నారు.

నూతన ఎంపీడీవోగా షాజీలోద్దీన్



ఎంపీడీవోను సన్మానిస్తున్న జడ్పీటీసీ

మనూరు: నూతన ఎంపీడీవోగా షాజీలోద్దీన్‌గా బుధవారం నియమితులయ్యారు. నూతనంగా నియమితులైన ఎంపీడీవోకు జడ్పీటీసీ నిరంజన్, ఎంపీపీ గణపతిలు శాలువతో సన్మానించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ మండలంలో ఉన్న సమస్యలను తమ దృష్టికి తీసుకురావలన్నారు. మండలంలో కొనసాగుతున్న మరుగుదొడ్ల నిర్మాణం వేగవంతంగా పూర్తి చేస్తామన్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీ రవి, పంచాయతీ కార్యదర్శులు యాదయ్య, యూనుస్ పాల్గొన్నారు.

సిర్గాపూర్ ఏఎస్‌ఐగా విశ్వనాథం



ఏఎస్‌ఐ విశ్వనాథం

సిర్గాపూర్: మండలకేంద్రమైన సిర్గాపూర్ పోలీస్‌స్టేషన్‌కు కొత్త ఏఎస్‌ఐగా డీ.విశ్వనాథం నియామకమయ్యారు. ఈ మేరకు బుధవారం ఆయన స్థానిక పోలీస్‌స్టేషన్ ఎస్‌ఐ మహేశ్‌కు తన అపాయింట్‌మెంట్ ఆర్డర్ ప్రతిని అందించి విధుల్లో చేరారు. ఇంత కాలం పటాన్‌చెరు పోలీస్‌స్టేషన్‌లో హెడ్‌కానిస్టేబుల్‌గా పనిచేస్తూ ఇటీవలే పదోన్నతి పొందిన దాదాయిపల్లి విశ్వనాథం సిర్గాపూర్ పోలీస్‌స్టేషన్ ఏఎస్‌ఐగా నియామకమై వచ్చారు. ఈ మేరకు కంగ్టి సర్కిల్‌ఇన్‌స్పెక్టర్ తిరుపతియాదవ్‌ను కలుసుకుని విధుల్లో చేరిన సమాచారాన్ని అందజేసారు.

ఇంటి వద్దకే..
చెరుకు రసం

- వీధి వీధి తిరుగుతూ వ్యాపారం
- ఉపాధి పొందుతున్న 18 కుటుంబాలు
- జాతీయ రహదారిపై చెరుకు రసం
- విద్యుత్ యంత్రాల వాడకానికి స్వస్తి



సంగారెడ్డి అర్బన్, నమస్తే తెలంగాణ : చెరుకు తినాలంటే పల్లెలకు పరుగులు పెట్టాలి. పట్టణ వాసులైతే చెరుకు రసం తాగేందుకు రహదారుల వెంబడి ఏర్పాటు చేసిన బండ్లను వెతకాలి. అలాంటి ఇబ్బందులు ప్రజలకు కలగకుండా వ్యాపారులు నూతన పద్ధతులతో వీధి వీధి తిరుగుతూ వ్యాపారం చేస్తూ ఇంటి ముందు వాలి చెరుకురసం తీపిని ప్రజలకు రుచి చూపిస్తున్నారు. నిత్యం వేల సంఖ్యల్లో 65వ జాతీయ రహదారిపై రయ్..రయ్...అంటూ పరుగులు పెట్టే వాహనదారులు కూడా చెరుకురసం బండ్లను చూసి రుచిచూస్తూ సేద తీరుతున్నారు. చెరుకు రసం తయారు చేసే బండి వద్ద ఇద్దరు వ్యక్తులు పని చేస్తూ రోజు వారి కూలీ సంపాదిస్తున్నారు. దీంతో లక్డారం గేట్ నుంచి ఐఐటీ కంది వరకు రోడ్డుకు ఇరువైపుల చెరుకు బండ్లను ఏర్పాటు చేసి దాదాపు 18కుటుంబాలు ఉపాధి పొందుతున్నాయి. విద్యుత్ యంత్రాల వాడకం లేకుండా చెక్కతో తయారు చేసిన యంత్రాన్ని ఉపయోగించి రసం తీయడంతో ప్రయాణికులు ఉత్సాహంగా



డీజిల్ యంత్రంతో చెరుకు రసం...

ఇదివరకు పట్టణంలో ప్రధాన రహదారులపై విద్యుత్ యంత్రాల సహాయంతో చెరుకురసాన్ని వినియోగదారులకు అందించారు. ప్రస్తుతం ఆ విధానం పట్టణంలో కనిపించడం లేదు. ఇటీవల కాలంలో చెరుకు రసం తీసేందుకు చెక్కతో తయారు చేసే యంత్రాలు రావడం, విద్యుత్ యంత్రాలతో ఖర్చులు అధికం కావడంతో ఆ విధానానికి స్వస్తి పలికారు. మరోక విధానంతో పట్టణంలోని ప్రతి వీధి తిరిగుతూ ప్రతి ఇంటి గుమ్మాన్ని తడుతూ చెరుకు రసం రుచులను వృద్ధుల నుంచి చిన్నారుల వరకు అందించే కొత్త విధానం సంచార డీజిల్ యంత్రం అందుబాటులోకి వచ్చింది. రాజస్తాన్ రాష్ట్రం, బిల్వాడ తహసీల్, బసకాఖేడ గ్రామానికి చెందిన అంబలాల్ అనే యువకుడు తన తమ్ముడితో కలిసి రెండు యంత్రాలతో సంగారెడ్డి పట్టణ వాసులకు గుమ్మం ముందే చెరుకురసం తీపిలను అందజేస్తూ వ్యాపారం చేస్తున్నారు. రోజు వారి వ్యాపారంలో రూ. 1000 ఖర్చులు పోను ఆదాయం రూ. 200 నుంచి రూ. 300వరకు వస్తుందని వెల్లడించారు. దీంతో తన సోదరుడితో కలిసి సంగారెడ్డి మండల పరిధిలోని చింతల్ పల్లి శివారులోని హస్టల్ గడ్డలో అద్దెకు ఉంటూ చెరుకు రసం వ్యాపారం చేస్తూ వచ్చిన ఆదాయాన్ని పొదుపు చేసుకుంటూ తమ తల్లిదండ్రులకు జీవనోపాధికి ఆసరా కల్పిస్తున్నట్లు వెల్లడించారు. చెరుకురసం వ్యాపారం చేసేందుకు పట్టణంలోని గల్లీగల్లీ తిరుగుతున్నారు.



చెరుకు రసం రుచులు ఆస్వాదిస్తున్నారు. ఇనుప యంత్రాలతో శరీరానికి పొంచి ఉన్న ప్రమాదాన్ని దూరం చేసి ఉపాధి పొందేందుకు పేద కుటుంబాలు కొత్త తరహాలో చెక్కతో తయారు చేసిన యంత్రాల నుంచి రసం పిండుతున్నారు. గతంలో ప్రముఖ వ్యాపార కేంద్రాల సముదాయంతో వెలుగుతున్న పట్టణాలలోనే విద్యుత్ యంత్రాలతో చెరుకురసం తీసి ప్రజలకు అందించిన సంఘటనలకు ఇక స్వస్తి పలికినట్లేనని అర్థమవుతుంది. మహారాష్ట్రలో తయారు చేసిన చెరుకుతీసే బండికి దాదాపు రూ. 45వేల ఖర్చుతో తయారు చేయించినట్లు చెరుకురసం బండి యజమానులు తెలిపారు. ఒకేసారి బండిని కొనుగోలు చేసి రోజువారిగా చెరుకు రసం విక్రయించి వచ్చిన ఆదాయం నుంచి కొంత డబ్బుల ను పొదుపు చేసి యంత్రం కొనుగోలుకు వెచ్చించిన డబ్బులను చెల్లించేందుకు ఉపాధి దొరికిందని సంతోషం వ్యక్తం చేస్తున్నారు. రోజు వారిగా వ్యాపారాన్ని బట్టి చెరుకుకు రూ. 700ఐస్, నిమ్మకాయలు, అల్లంకు రూ. 150, గ్లాస్‌లకు రూ. 100ల ఖర్చు వస్తుందని నిర్వాహకులు తెలిపారు. రోజు వారి వ్యాపారంలో ఖర్చు చేసిన రూ. 950లను పక్కన పెట్టి మిగిలిన ఆదాయంలో ఇద్దరు నిర్వాహకులు సమానంగా పంచుకుని ఉపాధి పొందుతున్నామని ఆనందంగా ఉన్నట్లు స్పష్టం చేశారు. ఇందుకోసం ఉదయం 9గంటల నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు వ్యాపారం చేస్తూ ఉపాధి పొందుతున్నామని వెల్లడించారు. దీంతో కుటుంబ యజమానికి ఆసరాగా చెరుకురసం బండి వ్యాపారంతో ఉపాధి పొందుతూ ఆర్థిక భరోసాను ఇచ్చేందుకు అవకాశం కలుగుతుందని నిర్వాహకులు ఉత్సాహంతో ఉన్నారు.

భర్తకు తోడుగా..



తన భర్త వెంకటేశ్‌కు తోడుగా అత్తతో పాటు తాను చెరుకు బండి రసం వ్యాపారం చేస్తూ భర్తకు తోడుగా ఉపాధి మార్గాన్ని ఎంచుకున్నా. తనభర్త రోజు వారిగా సెంట్రింగ్ కార్మికుడిగా పని చేస్తూ తమ కుటుంభాన్ని పోషిస్తూ ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఆయనకు ఉపాధి తోడును అందించేందుకు రూ. 45వేలు అప్పుతెచ్చి రసం తీసే బండిని మహారాష్ట్ర నుంచి కొనుగోలు చేశాం. రోజు వారిగా జాతీయ రహదారిపై వ్యాపా రం చేస్తూ ప్రయాణికులకు చెరుకు రసం రుచులను అందిస్తూ ఇద్దరికి రూ. 400ఆదాయం సంపాదిస్తున్నాం.

– సత్తమ్మ, చెరుకు బండి వ్యాపారి

ఉపాధి కోసం ఊరు విడిచా...



సొంత రాష్ట్రం రాజస్తాన్ విడిచి ఉపాధి కోసం సంగారెడ్డికి తన సోదరుడితో కలిసి వచ్చా. ఇద్దరం వేర్వేరుగా డీజిల్ బండితో వీధి వీధి తిరుగుతూ చెరుకు వ్యాపారం చేస్తున్నాం. నేను బీఏ మొదటి సంవత్సరం చదువును మధ్యలో ఆపేసి ఉపాధి కోసం వలసలు వచ్చాం. సొంతూరులో వ్యవసాయ పనులు చేస్తూ తల్లిదండ్రులు జీవనం పొందుతున్నారు. వారి ఆర్థిక ఇబ్బందులు అధిగమించేందుకు వలస వచ్చి చెరుకురసం డీజి ల్ బండితో ప్రతి వీధి తిరుగుతూ రోజు వారిగా రూ. 300ల ఆదాయం సంపాదిస్తూ పొదుపు చేస్తున్నాం.

– అంబాలాల్, డీజిల్ చెరకు బండి వ్యాపారి

తల్లిదండ్రులూ..
తస్మాత్ జాగ్రత్త!

తల్లిదండ్రుల ఏమరపాటు, అవగాహన లేమి ఫలితంగారెప్పపాటులో అల్లారు ముద్దుగా పెంచుకున్న పిల్లల ప్రాణాలు గాల్లో కలిసి పోతున్నాయి. ఈ మధ్య కాలంలో చిన్న పిల్లలు నీటి కుండీ, బోరు బావుల్లో పడి మృత్యు వాత పడ్డ సంఘటనలు పెరుగుతున్నాయి. పిల్లలు ఎదిగే వయస్సులో వారిని ప్రతి వస్తువు ఆకర్షిస్తున్నది. ఈ తరుణంలో వారికి అడుగడుగునా ప్రమాదాలు పొంచి ఉంటాయి. తల్లిదండ్రులు ఇంట్లో ప్రమాదాలకు అస్కారమున్న అంశాలను గుర్తించి వాటిని చక్కదిద్దితే ముప్పు నుంచి బయటపడే వీలుందని నిపుణులు సూచిస్తున్నారు. ఈ నేపథ్యంలో పిల్లల పరిరక్షణలో తల్లిదండ్రుల పాత్ర, అప్రమత్తత, తగిన సూచనలపై 'నమస్తే తెలంగాణ' అందిస్తున్న ప్రత్యేక కథనం మీకోసం..

– సంగారెడ్డి కల్చరల్

- చిన్నారులను కంటికి రెప్పలా చూసుకోవాలి..
- చిన్న ఏమరపాటుతోనే అనర్థం
- ప్రేమే కాదు.. జాగ్రత్తా అవసరమే
- అప్రమత్తతే ప్రదానం

బాల్కనీలతో జాగ్రత్త..



పట్టణీకరణ పెరిగే నేపథ్యంలో ఆపార్ట్‌మెంట్ల సంస్కృతి విస్తరిస్తోంది. జిల్లాలో, నగర, పట్టణాల్లో వందలాది ఆపార్ట్‌మెంట్లు వెలిశాయి. ఈ క్రమంలో భారీ భవంతుల్లో నివసించే కుటుంబాల సంఖ్య పెరిగింది. తల్లిదండ్రులు ఇరువురూ ఉద్యోగాల రీత్యా బయటకు వెళ్లడంతో పిల్లల ఆలనాపాలనా చూసే బాధ్యతను ఇతరులకు అప్పగిస్తున్నారు. ఇలాంటి సమయంలో పిల్లలు ఇంట్లో నుంచి బయటకు వెళ్లకుండా కట్టడి చేయాలి. భారీ భవంతుల్లో బాల్కనీలకు రాకుండా పిల్లలను ఇంట్లోనే ఆడుకునే వాతావరణాన్ని కల్పించాలి. తలుపులు తెరిచిపెట్టి ఇతర పనుల్లో నిమగ్నమైతే పిల్లలను కనిపెడుతూ ఉండాలి.

నీటి కుండీలతో ప్రమాదం..

పేద, మధ్యతరగతి ఇళ్లలో కుండీల్లో నీటిని నింపుకొని వినియోగించుకోవడం సర్వసాధారణం. ఇంట్లోని పిల్లలు కుండీల వద్దకు వచ్చి ప్రమాదాల బారిన పడి ఘటనలు అక్కడక్కడా వెలుగు చూస్తున్నాయి. తల్లిదండ్రులు నీళ్లు పూర్తిగా నిండిన కుండీలపై మూతలు పెట్టే విధంగా శ్రద్ధ చూపాలి. ప్రమాదాల నివారణకు తగిన చొరవ తీసుకోవాలి. పిల్లలు ఆరుబటకు రాకుండా జగ్రత్త పడాలి.

రోడ్డుకు ఆనుకుని ఉన్న ఇళ్లలో..

రోడ్లకు అనుకుని ఉన్న ఇళ్లలోని పిల్లలపై నిత్యం ఓ కన్నేసి ఉంచాలి. పిల్లలు వాహనాల హారన్ శబ్దం వినగానే రోడ్డుపైకి వెళ్లి పోతుంటారు. ఇలాంటి సమయంలో వాహనాల కింద పడే ఆస్కారం ఉంది. రోడ్డు పైకి వెళ్లకుండా తల్లిదండ్రులు జాగ్రత్త పడాలి. ఇంటి గడప దాటకుండా తగిన ఏర్పాటు చేయాలి. రోడ్ల వెంబడి ఉన్న ఇళ్ల యజమానులు ఈ విషయంలో మరింత జాగ్రత్త వహించాలి.

ఆట బొమ్మలతో బహుపరాక్..

చిన్నారులకు ఆట బొమ్మలంటే అమితమైన ప్రేమ. ప్రతి ఇంట్లో ఆట పరికరాలతో ఆడించడం మామూలే. అయితే పదునైన, బరువైన ఆటవస్తువుల కారణంగా పిల్లలు గాయాలపాలయ్యే ప్రమాదం ఉంది. ఈ విషయంలో పలు జాగ్రత్తలు తీసుకోవాలి. చిన్న పరిమాణం కలిగిన ఆటవస్తువులు ఇవ్వడం వల్ల వాటిని నోట్లో పెట్టుకుని మింగేయగలరు. అలాగే హానికరమైన రంగులు కలిగినవి కూడా వారి ఆరోగ్యానికి మంచివి కావు.

జారుడు బండలు (టైల్స్)..

ఇప్పుడు దాదాపు అన్ని ఇళ్లలో మార్బుల్ టైల్స్‌నే వాడుతున్నారు. అవి జారుడు స్వభావం అధికంగా కలిగి ఉంటాయి. ఇంక తడి ఉన్నప్పుడు మరీ ఎక్కువ. పిల్లలున్న ఇంటిని నీటితో శుభ్రం చేసినప్పుడు వారు నడవకుండా జాగ్రత్త పడాలి. నీళ్లు, నూనె పడితే పిల్లలు నడిచి జారిపడి మూతీ, ముక్కు పగలగొట్టుకుంటారు. అలాగే మెట్ల పైకి, కిందికి దిగకుండా, ఎక్కకుండా పిల్లలను నియంత్రించాలి.

ఊపిరి తీస్తున్న ఊయలలు..



చిన్నపిల్లలను నిద్రపుచ్చడానికి తల్లిదండ్రులు ఊయలలో వేసి జో కొడుతుంటారు. వారు నిద్రలోకి జారుకోగానే ఇంటి పనుల్లో నిమగ్నమవుతుంటారు. ఈ క్రమంలో పిల్లలు లేచి ఊయల తాడుతో ఆడుకుంటూ గొంతుకు చుట్టుకుని ఉరితాడుగా మార్చుకుంటుంటారు. పిల్లలను జాగ్రత్తగా ఉంచే విషయంలో నిర్లక్ష్యం వీడాలి. ఐదేళ్ల వయస్సు పైబడిన చిన్నారులను ఊయలలో వేయకపోవడం ఉత్తమం.

ఎలక్ట్రానిక్ పరికరాలతో..

ఇళ్లలో ఎలక్ట్రానిక్ పరికరాలతో చిన్నారులకు ప్రమాదం పొంచి ఉంటుంది. ఇస్త్రీ పెట్టను వేడి చేసి అలాగే ఉంచి బయటకు వెళ్లడం, ప్లగ్‌లు వారికి అందే ఎత్తులో ఉంచడం, టీవీ స్టాండ్‌లు సరిగా లేకపోవడం వంటి వాటి విషయాల్లో జాగ్రత్త వహించాలి.

నాణేలకు దూరంగా..



ఇళ్లలో రూపాయి నాణేలను ఎక్కడపడితే అక్కడ పెడుతుంటారు. అవి పిల్లలు మింగి ప్రాణాల మీదకు తెచ్చుకున్న సంఘటనలు చాలానే ఉన్నాయి. గొంతులో ఇరుక్కుని ఊపిరాడక మృతి చెంది, కన్నవారికి కడుపుకోత మిగిల్చిన సంఘటనలూ కోకొల్లలు. ఈ క్రమంలో ఇంట్లో నాణేలను ఎక్కడపడితే అక్కడ పెట్టడం నివారించాలి. అలమారాలో, డబ్బాల్లో ఉంచాలి.



ఆటోస్టార్టర్లు తొలగించండహో..!

- విస్తృత ప్రచారానికి విద్యుత్‌శాఖ చర్యలు
- వ్యవసాయానికి 24గంటల విద్యుత్ సరఫరా..
- జిల్లాలో 84,927వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లు
- 70శాతం మోటర్లకు ఆటోమెటిక్ స్టార్టర్లు
- తొలగించేందుకు అధికారుల సన్నద్ధం
- స్వచ్ఛందంగా తొలగించాలని రైతులకు విజ్ఞప్తి
- ఆటోస్టార్టర్లతో వచ్చే నష్టలపై కరపత్రాలతో ప్రచారానికి ఏర్పాట్లు

(సంగారెడ్డి, నమస్తేతెలంగాణ ప్రధానప్రతినిధి) : వ్యవసాయానికి 24గంటల పాటు విద్యుత్ సరఫరా చేస్తూ దేశానికే ఆదర్శంగా నిలిచిన తెలంగాణ ప్రభుత్వం ఇప్పుడు ఆటో స్టార్టర్ల తొలగింపుపై దృష్టి సారించింది. ఉదయం 6గంటలు, రాత్రి 3 గంటల విద్యుత్ సరఫరా అయిన రోజుల్లో రైతులు తమ బోరు మోటర్లకు ఆటోస్టార్టర్లు బిగించుకున్న విషయం తెలిసిందే. ఇప్పుడు 24గంటల సరఫరా అవుతున్న నేపథ్యంలో ఆటోస్టార్టర్లతో లైన్లపై భారం పడడంతో పాటు అదనంగా విద్యుత్ ఖర్చు కానున్నది. అదే పనిగా నడిస్తే మోటర్లు కాలిపోయి రైతులు నష్టపోయే ప్రమాదమున్నది. ఈ క్రమంలోనే ఆటోస్టార్టర్ల తొలగింపుపై విద్యుత్ శాఖ ప్రధానంగా దృష్టి సారించింది. ఇప్పటికే మంత్రి హరీశ్‌రావు పిలుపుతో సిద్దిపేట జిల్లాల్లో పలు గ్రామాలకు చెందిన రైతులు స్వచ్ఛందంగా స్టార్టర్లు తొలగించుకున్న విషయం కూడా తెలిసిందే. జిల్లాలో కూడా ఆటోస్టార్టర్లతో వచ్చే నష్టలను వివరిస్తూ కరపత్రాలతో పాటు గ్రామాల్లో దండోరాల ద్వారా విస్తృత ప్రచారం చేయడానికి అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. జిల్లాలో మొత్తం 84,927వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లు ఉండగా ప్రస్తుతం 70శాతం మోటర్లకు ఆటోమేటిక్ స్టార్టర్లు ఉన్నట్లు విద్యుత్ శాఖ ఎస్‌ఈ రవికుమార్ చెప్పారు. రైతులు వాటిని తొలగించుకునే ప్రచారం చేయనున్నట్లు తెలిపారు. కాగా 9గంటల విద్యుత్ సరఫరా సమయంలో 9నుంచి 10 మిలియన్ యూనిట్ల విద్యుత్ వినియోగం కాగా 24గంటల సరఫరాతో 10నుంచి 11.50మిలియన్ యూనిట్ల వరకు వినియోగం పెరిగిందని ఎస్‌ఈ వెల్లడించారు.

70శాతం మోటర్లకు ఆటోస్టార్టర్లు..

వ్యవసాయానికి 24గంటల విద్యుత్ సరఫరా చేస్తున్నామని ఓ వైపు సంతోషంగా ఉన్న విద్యుత్ శాఖ అధికారులు మరో వైపు ఆటోస్టార్టర్ల తొలగింపు ఎలా..? అని అందోళన చెందుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా తీసుకుని వ్యవయాసాయానికి 24గంటల విద్యుత్ సరఫరా చేస్తున్నారు. 24 గంట ల సరఫరాకు ఉమ్మడి మెదక్ జిల్లానే ప్రయోగశాల కావడం గమనార్హం. గతేడాది జూలై 17నుంచి ఉమ్మడి మెదక్ జిల్లాలో ప్రయోగాత్మకంగా సాగుకు 24గంటల సరఫరా చేశారు. ఇక్కడ వచ్చిన ఇబ్బందులను సరిచేసి జనవరి 1నుంచి రాష్ట్ర వ్యాప్తంగా సరఫరా చేస్తున్న విషయం తెలిసిందే. కాగా జిల్లాలో 5,24, 754 అన్ని రకాల విద్యుత్ కనెక్షన్లు ఉన్నాయి. ఇందులో 3,85, 279గృహ, 42,549 వాణిజ్య, 84,927 వ్యవసాయ, 4770 పరిశ్రమల, 166చిన్న పరిశ్రమ, 4347ప్రభుత్వ వాటర్ సప్లయ్ మోటర్ల విద్యుత్ కనెక్షన్లు, 2677వీధిలైట్ల కనెక్షన్లు, 39 తాత్కాలి క విద్యుత్ కనెక్షన్లు ఉన్నాయి. 84,927వ్యవసాయ కనెక్షన్లు ఉండగా ఇందులో 70శాతం బోరుమోటర్ల వద్ద ఆటో స్టార్టర్లు ఉన్నట్లు విద్యుత్ శాఖ అధికారుల పరిశీలనలో తేలింది. ఈ స్థాయిలో ఆటోస్టార్టర్లు ఉంటే విద్యుత్ సరఫరా సమ యంలో ఇబ్బందులు తప్పవని అధికారులు ఆందోళన చెందుతున్నారు.

కరపత్రాలు, దండోరాతో రైతులకు అవగాహన...

బోరుమోటర్ల వద్ద ఏర్పాటు చేసిన ఆటోస్టార్టర్లతో వచ్చే నష్టాలపై రైతులకు అవగాహన కల్పించి వాటి తొలగింపునకు విద్యుత్ శాఖ చర్యలు చేపట్టింది. గతంలో విద్యుత్ ఎప్పుడు వస్తుందో..? ఎప్పుడు పోతుందో తెలియని సందర్భంలో రైతులంతా మోటర్లకు ఆటోస్టార్టర్లు ఏర్పాటు చేసుకున్న విషయం తెలిసిందే. ఇప్పుడు 24గంటల సరఫరా చేస్తున్న క్రమంలో ఆటో స్టార్టర్లను స్వచ్ఛందంగా తొలగించుకోవాలని అధికారులు విజ్ఞప్తి చేస్తున్నారు. సిద్దిపేట జిల్లాలో స్టార్టర్ల తొలగింపుపై విస్తృత ప్రచారం కొనసాగుతుండగా ఇక్కడ అంతంత మాత్రమేనని చెప్పుకోవచ్చు. అయితే విద్యుత్ శాఖ రాష్ట్ర కార్యాలయం నుంచి ప్రత్యేకంగా ముద్రించిన కరపత్రాలు రానున్నాయని వాటిని గ్రామాల్లో రైతులకు అందించి అవగాహన కల్పించడానికి అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. అలాగే అన్ని గ్రామాల్లో దండోరాలు కూడా వేయించనున్నారు. కొంత సమయంలో అన్ని గ్రామాల్లో స్టార్టర్ల తొలగింపు లక్ష్యంతో విస్తృత ప్రచారానికి అధికార యంత్రాంగం చర్యలు చేపడుతున్నది.

2మిలియన్ యూనిట్ల అదనంగా వినియోగం..

వ్యవసాయానికి 24గంటల విద్యుత్ సరఫరాకు ముందు జిల్లాలో రోజువారిగా 9నుంచి 10మిలియన్ యూనిట్ల విద్యుత్ వినియోగం అయ్యేది. నిరంతర విద్యుత్ సరఫరాతో దాదాపు 2మిలియన్ యూనిట్లు అదనంగా ఖర్చు అవుతున్నది. అంటే ప్రస్తుతం రోజువారిగా 10నుంచి 11మిలియన్ యూనిట్లకు పైగా విద్యుత్ వినియోగం అవుతున్నది. రైతులంతా ఆటో స్టార్టర్లను తొలగించుకుంటే వినియోగం తగ్గుతుందని అధికారులు చెబుతున్నారు. ఆటోస్టార్టర్లతో 24గంటలు మోటర్లు నడవడంతో భూగర్భజలాలు అడుగంటడంతో పాటు మోటర్లు కాలి పోయే అవకాశమున్నది. ముందస్తుగా రైతులే స్వచ్ఛందంగా ఆటో స్టార్టర్లను తొలగించుకుని నష్టాల నుంచి బయటపడితే మంచిది. నిరంతర విద్యుత్ సరఫరా అవుతున్న క్రమంలో అవ సరమైనప్పుడే మోటర్లు ఆన్ చేసుకుని నీటిని వాడుకోవాలని తరువాత ఆప్‌చేసుకోవాలని అధికారులు సూచిస్తున్నారు.



సిద్దిపేట జిల్లాలో మంత్రి హరీశ్‌రావు ఆధ్వర్యంలో నిర్వహించిన అవగాహన సదస్సులో ఆటోమేటిక్ స్టార్టర్లను తొలగించి సభకు తీసుకువచ్చిన రైతులు (ఫైల్)

రైతులకు అవగాహన కల్పిస్తాం...



ఆటో స్టార్టర్లతో వచ్చే నష్టలపై జిల్లాలోని అన్ని గ్రామాల్లో రైతులకు అవగాహన కల్పిస్తాం. ప్రత్యేకంగా రూపొందించిన కరపత్రాలను రైతులకు అందిస్తాం. 24గంటల పాటు మోటర్లు నడిస్తే కాలిపోవడంతో పాటు బోరులో నీరు అడుగంటుతాయి. ఈ విషయాన్ని రైతులు గుర్తించాలి. సిద్దిపేట జిల్లాలో చాలా గ్రామాల్లో రైతులు స్వచ్ఛందంగా ఆటోస్టార్టర్లు తొలగించుకుం టున్నారు. ఇక్కడ కూడా రైతులు వాటిని తీసివేయాలి. కరపత్రా ల పంపిణీతో పాటు గ్రామాల్లో దండోరా కూడా వేయిస్తాం. ఆటోస్టార్టర్ల తొలగింపు విషయంలో విద్యుత్ శాఖ అధికారులు, సిబ్బందితో రైతులు పూర్తిగా సహకరించాలని విజ్ఞప్తి చేస్తున్నాం.

– రవికుమార్, ఎస్‌ఈ విద్యుత్ శాఖ

యాసంగికి నీరు విడుదల

సింగూర్ లిఫ్టు ద్వారా సాగు నీరు విడుదల

ఎమ్మెల్యే బాబూమోహన్

పుల్కల్ : తెలంగాణ ప్రభుత్వంలో రైతులకు పెద్దపీట వేస్తున్నారని అందోల్ ఎమ్మెల్యే బాబూమోహన్ అన్నారు. బుధవారం సింగూర్ సాగు నీరును లిఫ్టు ద్వార విడుదల చేశారు. అనంతరం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్‌రావు రైతుల అభివృద్ధి కోసం ఎన్నో పథకాలను ప్రవేశపెట్టారని తెలిపారు. సాగుకు 24గంటల విద్యుత్, సాగునీటి కోసం ప్రాజెక్టుల నిర్మాణం తదితర పథకాలను ప్రవేశపెట్టారని తెలిపారు. రైతులకు రుణమాఫీ, కోరత లేకుండా ఎరువుల సరఫరా, 24గంటల విద్యుత్ సరఫరా, మార్కెటింగ్ సౌకర్యాలు కల్పించారు. ఈ ఏడాది నుంచి పెట్టుబడుల కోసం ఎకరాకు 8వేల రూపాయలు అందించుటం తదితర విషయాలను ప్రస్తావించాడు. అందోల్ నియోజకవర్గానికి సింగూర్ నీరు వరప్రదాయని అని ఆయన కొనియాడారు. ఇన్నాళ్లు బోరు బావులతో సాగు చేసిన రైతులకు తెలంగాణ ప్రభుత్వం రాగానే దశాబ్దాల కాలం నాటి కాలువ పనులను పూర్తిచేసి గతేడాది యాసంగి సాగుకు నీటిని విడుదల చేశామని తెలిపారు. గత యాసంగిలో సాగునీటిని విడుదల చేయడంతో 40వేల ఎకరాలల్లో వరి పంట వేసి రికార్డు స్థాయిలో దాన్యం పండించారని తెలిపారు. వానకాలంలో కూడా సింగూర్ నీటితో అందోల్, పుల్కల్ మండలాలలో రికార్డు స్థాయిలో దాన్యం పండించారని గుర్తు చేశారు. అదే ఊపుతో ఈ యాసంగిలో కూడా పంటలు పండించాలని రైతులకు సూచించారు. ఇప్పటికే ఈ రెండు మండలాల్లో 92చెరువుల్లో సింగూర్ నీటితో నింపామని ఈ చెరువులు జలసిరులు సంతరించుకున్నాయని తెలిపారు. నూతన సంవత్సరం సందర్భంగా ముఖ్యమంత్రి కేసీఆర్‌కు శుభాకాంక్షలు చెప్పడానికి వెళ్లినప్పుడు సాగుకు సింగూర్ నీటిని విడుదల చేస్తున్నామని తెలుపగానే సంతోషం వ్యక్తం చేశారని తెలిపారు.



నీటి సరఫరాను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే

అభివృద్ధి పనులకు శ్రీకారం...


మండల పరిధిలో ఎమ్మెల్యే బాబూమోహన్ బుధవారం పర్యటించి పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. శివ్వంపేట గ్రామంలో రూ. 3లక్షలతో ప్రహరి నిర్మాణం, వెంకట కిష్టాపూర్‌లో రూ. 10లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణం, వెండికోల్‌లో రూ. 10లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణం పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం ప్రత్యేక పూజలు చేసి లిఫ్టుద్వార సాగుకు సింగూర్ నీటిని విడుదల చేశారు. కల్యాణలక్ష్మి పథకం కింద లక్ష్మి సాగర్‌కు చెందిన పూనిబాయ్, రుక్కిబా యి, దాన్సిబాయి, లక్ష్మిబాయి, శోభాబాయి, జానకికి కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ చేశారు. వీరికి ఒక్కొక్కరికి రూ. 75,116లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నీటి పారుదల అభివృద్ధి అధికారి రాములు, డిప్యూటీ ఈఈ బాలగణేశ్, ఏఈఈ లు మహిపాల్‌రెడ్డి, మురళీక్రిష్ణ, మహేశ్, వీరేందర్, సుష్మ, కోటయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్‌లు డీబీ నాగభూషణం, ఖుమృద్దిన్, ఏసయ్య, మండల టీఆర్‌ఎస్ అధ్యక్షుడు గోవర్ధన్, ఉపాధ్యక్షుడు దర్శన్ రెడ్డి, సంగమేశ్వర్‌గౌడ్ నాయకులు పల్లె సంజీవయ్య, వీరారెడ్డి, నర్సింహగౌడ్, జనార్దన్, శ్రీహరి, మహేశ్‌బాబు పాల్గొన్నారు.



లిఫ్టు యంత్రాలను ప్రారంభించి సింగూర్ నీటిని విడుదల చేస్తున్న ఎమ్మెల్యే

మహిళాలోకానికి ఆదర్శం సావిత్రిబాయి పూలే

ఎంపీపీ యాదగిరియాదవ్, రాష్ట్ర సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు సోమిరెడ్డి • సావిత్రిబాయి పూలేకి ఘన నివాళి


రామచంద్రాపురం: సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న ఎంపీపీ యాదగిరియాదవ్

రామచంద్రాపురం : మహిళలోకానికి సావిత్రిబాయి పూలే ఆదర్శనీయమని ఎంపీపీ యాదగిరియాదవ్, రాష్ట్ర సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు సోమిరెడ్డిలు అన్నారు. బుధవారం సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ, తెల్లాపూర్‌లో బీజేపీ నాయకుడు వడ్డె నర్సింలు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జయంతిని గ్రామ సర్పంచ్ సోమిరెడ్డిలు వేర్వేరుగా సావిత్రిబాయి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆర్సీపురం పట్టణంలో బీసీ సంఘం నియోజకవర్గ యువత అధ్యక్షుడు బలరాం సావిత్రిబాయికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వేర్వేరు కార్యక్రమంలో ఎంపీపీ యాదగిరియాదవ్, సర్పంచ్ సోమిరెడ్డిలు మా ట్లాడుతూ మహిళలు సావిత్రిబాయి పూలేనే ఆదర్శంగా తీసుకోవాల్సిన అవసరం ఉన్నదన్నారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ ప్రభాకర్‌రెడ్డి, ఎంపీటీసీ కుమ్మరియాదగిరి, ఎంఈవో వెంకటేశ్వర్లు, కార్యాలయ సిబ్బంది మల్లికార్జున్, జయవతి, పీఏసీఎస్ చైర్మన్ బుచ్చిరెడ్డి, మాజీ సర్పంచ్ కుమార్‌గౌడ్, మాజీ ఉపసర్పంచ్ కృష్ణ, జనార్ధన్, బాబ్జీ, సాగర్, గద్దర్ నర్సింహ, సత్తయ్య, ఇందిరారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జిన్నారంలో...

జిన్నారం : మండల కేంద్రం జిన్నారంలో క్రాంతి జ్యోతి సావిత్రిబాయి పూలే జయంతిని జిన్నారం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బీఎస్పీ, ఏఐఎస్ఎస్‌డీ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లు అర్పించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ కృష్ణారెడ్డి, ఉన్నత పాఠశాల హెచ్‌ఎం జ్ఞానమాల, మాజీ ఎం పీటీసీ భాస్కర్, అంబదాస్ తదితరులు పాల్గొన్నారు.

అమీన్‌పూర్‌లో...

అమీన్‌పూర్ : మండల పరిధిలోని బీరంగూడలో బుధవారం సావిత్రిబాయి పూలే జయంతిని ఐద్వా అమీన్‌పూర్ మండల కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా సావిత్రిబాయి చిత్రపటానికి ఐద్వా నాయకురాలు జి.సునీత పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకురాళ్లు భారతి, మీనా, పద్మ, శ్రీలత, మమత, లావణ్య, ఉష, శాంతి, సునీత తదితరులు పాల్గొన్నారు.


రామచంద్రాపురం: సావిత్రిబాయి పూలేకు చిత్ర పటానికి నివాళులర్పిస్తున్న రాష్ట్ర సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు సోమిరెడ్డి


జిన్నారం : చిత్రపటానికి నివాళ్లు అర్పిస్తున్న దృశ్యం


అమీన్‌పూర్: సావిత్రిబాయి పూలే చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న ఐద్వా నాయకురాళ్లు

అండూరులో మట్టి నమూనాలు సేకరణ


బేగరివాని వాగు నుంచి మట్టి నమూనాలు తీసుకుంటున్న ఏఈవో

జిన్నారం : మండలంలోని అండూరు గ్రామంలో వ్యవసాయ విస్తరణాధికారి మనోజ బుధవారం మట్టి నమూనాలు సేకరించారు. మిషన్ కాకతీయ పనులు చేపట్టనున్న నేపథ్యంలో గ్రామంలోని చెరువులు, కుంటలు, చెక్‌డ్యాంలు, మత్తడిల వద్ద మట్టి నమూనాలు తీసుకున్నారు. మండలంలో జిన్నారం, అండూరు, కొడకంచి గ్రామాలలో మొత్తం 34 చెరువు, కుంటలు, చెక్‌డ్యాంలు, మత్తడిలను ఎంపిక చేశారని అన్ని చోట్ల నుంచి మట్టి నమూనాలు సేకరించామని ఏఈవో తెలిపారు. అండూరులో ఎరువాల వాగు, బేగరివాని వాగు, సున్నం మత్తడి తదితర ప్రాంతాల నుంచి మట్టి నమూనాలు తీసుకున్నామని చెప్పారు. వీటిని పరీక్షల కోసం ల్యాబ్‌కు పంపిస్తామన్నారు.

బైక్-కారు ఢీకొని ఇద్దరికి గాయాలు

జిన్నారం: బైక్‌ను డస్టర్ వాహనం బలంగా ఢీకొట్టడంతో ఇద్దరు వ్యక్తులు తీవ్రంగా గాయపడ్డారు. ఇందులో ఒక వ్యక్తికి రెండు కాళ్లు విరిగిపోగా, మరొకరి తలకు తీవ్ర గాయాలయ్యాయి. ఈ ఘటన జిన్నారం శివారులోని గురుకుల పాఠశాల సమీపంలో మంగళవారం రాత్రి చోటు చేసుకుంది. ఎస్‌ఐ శ్రీనివాస్‌గౌడ్, స్థానికులు తెలిపిన వివరాల మేరకు... గుమ్మడిదల గ్రామానికి చెందిన సత్తారం యాదగిరి, బదనాపురం యాదగిరిలు మంగళవారం మధ్యాహ్నం పటాన్‌చెరులోని వారి బంధువుల ఇంటికి వెళ్లి రాత్రి ఎనిమిది గంటల ప్రాంతంలో తిరిగి గుమ్మడిదలకు బైక్‌పై వస్తుండగా గురుకుల పాఠశాల సమీపంలోకి రాగానే టీఎస్ 15ఈఎల్ 1177 నంబరు గల కారు ఎదురుగా వస్తున్న బైక్‌ను బలంగా ఢీకొనడంతో ఇరువురు తీవ్రంగా గాయపడ్డారు. అటుగా వెళ్తున్న స్థానికులు పోలీసులు సమాచారం ఇచ్చారు. 108లో క్షతగాత్రులను సూరారంలోని దవాఖానకు తరలించారు. సత్తారం రాజు ఫిర్యాదు మేరకు కేసు నమో దు చేసినట్లు ఎస్‌ఐ తెలిపారు.

గ్రామాలను అన్ని విధాల అభివృద్ధి చేసుకుందాం

ఎంపీడీవో సుమతి


గుమ్మడిదల గ్రామసభలో పాల్గొన్న తహసీల్దార్ గోపాల్, ఎంపీడీవో సుమతి, సర్పంచ్ ఇందెల సురేందర్‌రెడ్డి తదితరులు

గుమ్మడిదల : గ్రామాలను అన్ని విధాల అభివృద్ధి చేసుకుందామని ఎంపీడీవో పంచాయతీ పాలకులకు సూచించారు.బుధవారం మండలం కేంద్రంలో సర్పంచ్ ఇందెల సురేందర్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన గ్రామసభకు ఎంపీడీవో సుమతి, తహసీల్దార్ గోపాల్ హాజరయ్యారు. ఈ సందర్భంగా సర్పంచ్ గ్రామంలో పలు సమస్యలను పరిష్కరించడానికి తీర్మానాలు చేశారు. గ్రామంలో 80 శాతం వరకు యూజీడీ పనులు పూర్తి అయ్యాయని, మిగిలిన పనులు త్వరలో పూర్తి చేస్తామని తీర్మానం చేశారు. అలాగే ఇంటింటికీ వచ్చే తాగు నీటి సమస్య తలెత్తకుండా చూస్తామని హామీ ఇచ్చారు. మిషన్ భగీరథ పథకం ద్వారా నిర్మాణం పనులు అవుతున్న ట్యాంకులను పూర్తి చేస్తే తాగు నీటి సమస్య పరిష్కారమవుతుందన్నారు. అనంతారం లో సర్పంచ్ కిష్టయ్య, ఉపసర్పంచ్ నరేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో గ్రామసభను నిర్వహించారు. ఇందులో పలు అభివృద్ధి పనులపై తీర్మానాలు చేశారు. గ్రామ పంచాయతీ కార్యదర్శి అండాలమ్మ ఉన్నారు. వీరితో పాటు ఎంపీటీసీ లలితానర్సింహారెడ్డి, వార్డు సభ్యులు కాలకంటి రవీందర్ రెడ్డి, కత్తుల రమేశ్, మాజీ ఎంపీటీసీ మద్దుల బాల్‌రెడ్డి, టీఆర్ఎస్ మండల అధ్యక్షుడుకుమార్‌గౌడ్, జిల్లా కార్యదర్శి మంద భాస్కర్‌రెడ్డి, గ్రామకమిటీ అధ్యక్షుడు మహేశ్‌యాదవ్ తదితరులు ఉన్నారు.

రెండు గ్రామాల్లో గ్రామసభలు...

జిన్నారం : మండలంలోని ఊట్ల, మంగంపేట గ్రామాలలో బుధవారం గ్రామసభలు జరిగాయి. ఊట్లలో సర్పంచ్ జింకల శివరాజ్ అధ్యక్షతన, మంగంపేటలో సర్పంచ్ మాచబోయిన మల్లేశ్ అధ్యక్షతన గ్రామసభలు జరిగాయి. ఇందులో గ్రామంలో చేపట్టాల్సిన అభివృద్ధి పనుల గురించి చర్చించారు. గ్రామాలకు ఎన్‌ఆర్‌ఈజీఎస్ కింద నిధులు రానున్నాయని వచ్చే నిధులతో గ్రామంలో ఎక్కడెక్కడ ఏ పనులు చేపట్టాలో చర్చించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ శ్రీదేవి, కార్యదర్శులు బాలమురళి, రత్నమణి, వార్డు సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.


జిన్నారం: మంగంపేట సభలో మాట్లాడుతున్న సర్పంచ్ మల్లేశ్

భూ సర్వే కోసం తహసీల్దార్‌కు వినతి


తహసీల్దార్ శివకుమార్‌కు వినతి పత్రం అందజేస్తున్న దృశ్యం

జిన్నారం : ఊట్ల గ్రామ శివారులోని సర్వేనంబర్ 859లో ఉన్న పట్టా భూమిని సర్వే చేయాలని ఊట్ల, దాదిగూడ గ్రామస్తులు తహసీల్దార్ శివకుమార్‌కు వినతి పత్రం అందజేశారు. ఊట్ల గ్రామ సర్పంచ్ శివరాజ్, ఎంపీటీసీ శ్రీదేవివెంకట్రాంరెడ్డి, ఆ గ్రామస్తులు పలువురు తహసీల్దార్‌ను బుధవారం కలిశారు. 859 సర్వేనంబర్‌లో మొత్తం 13.27 ఎకరాల పట్టాభూమి ఉందని చెప్పారు. కాగా ఇందులో 1.10ఎకరాల పొలం మరొకరి పేరుమీద పహానీ, పాసుపుస్తకాలు ఇచ్చారని తహసీల్దార్‌కు వివరించారు. ఆ సర్వేనంబర్‌లో ఉన్న భూమిని పూర్తిగా సర్వే చేసి తగు చర్యలు తీసుకోవాలని కోరారు. దీనిపై తహసీల్దార్ మాట్లాడుతూ విచారణ జరిపి సర్వే నిర్వహిస్తామన్నారు.

ఎల్ఐజీలో నేడు విద్యుత్ సరఫరా బంద్

రామచంద్రాపురం : భారతీనగర్ డివిజన్‌లోని ఎల్‌ఐజీలో గురువారం ఉదయం 11గంటల నుంచి సాయంత్రం 4గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదని ఏఈ రామకృష్ణారెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎల్‌ఐజీలో నూతనంగా ఏర్పాటు చేసిన విద్యుత్ స్తంభాలకు లైన్లు కలుపుతున్నట్లు చెప్పారు.

రేపు కందుల కొనుగోలు కేంద్రం ప్రారంభం

రామచంద్రాపురం : వెలిమెలలో కందుల కొనుగోలు కేంద్రం ప్రారంభిస్తున్నట్లు మండల పీఏసీఎస్ చైర్మన్ బుచ్చిరెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 5వ తేదీన ఉదయం 9గంటలకు జాయింట్ కలెక్టర్ వాసం వెంకటేశ్వర్లు, ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి, ఎమ్మెల్సీ వెన్నవరం భూపాల్‌రెడ్డిలు ఈ కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించనున్నట్లు చెప్పారు. రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్ని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన సూచించారు.

పద్మశాలీ సంఘం నియోజకవర్గ అధ్యక్షుడిగా మల్లేశం



పటాన్‌చెరు రూరల్, నమస్తే తెలంగాణ : పద్మశాలీ సంఘం నియోజకవర్గ అధ్యక్షుడిగా రామచంద్రాపురంవాసి పెద్దిగారి విఠల్ మల్లేశం ని యామితులయ్యారు. బుధవారం పటాన్‌చెరులో ఆయన విలేకరులతో మాట్లాడుతూ పటాన్‌చెరు నియోజకవర్గం పద్మశాలీ సంఘం అధ్యక్షుడిగా తనను రాష్ట్ర పద్మశాలీ సంఘం అధ్యక్షుడు యాదగిరి ని యమకపత్రాలను అందజేశారని తెలిపారు. నియోజకవర్గంలోని పద్మశాలీల అభ్యున్నతికి పాల్పడుతానని ఆయన చెప్పారు. విద్యా, ఉద్యోగ ఉపాధి రంగాల్లో వారికి న్యాయం జరిగేలా అండగా ఉంటానన్నారు.

ఆలయ నిర్మాణానికి ఆర్థిక సాయం

జిన్నారం : మండల కేంద్రం జిన్నారంలో నిర్మిస్తున్న హనుమాన్ ఆలయ నిర్మాణానికి టీఆర్ఎస్ జిల్లా నాయకుడు, పులిగిల్ల ఫౌండేషన్ చైర్మన్ ప్రకాశ్‌చారి ఆర్థిక సాయం అందించారు. ఆలయానికి అవసరమైన గ్రానైట్ కొనుగోలుకు రూ.2లక్షల చెక్కును బుధవారం ఆలయ కమిటీ సభ్యులకు అందించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి ఆనంద్, మాజీ సర్పంచ్ వెంకటేశం గౌడ్, బుక్కవెంకటేశ్, సంజీవ, నర్సింలు, హన్మంత్‌చారి, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

పీఆర్టీయూ క్యాలెండర్ ఆవిష్కరణ

గుమ్మడిదల : మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం పీఆర్టీయూ మండల అధ్యక్షుడు కరణాకర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి శివకుమార్ ఆధ్వర్యంలో 2018 సంఘం క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఇందులో హెచ్‌ఎం నజియాతబుస్సుం, సంఘం ఉపాధ్యక్షుడు వెంకటేశ్వర్‌రావు, కార్యదర్శి రామచంద్రారెడ్డి, ప్రదీప్‌కుమార్ తదితరులు ఉన్నారు.

మిషన్‌కాకతీయ 3 ఫేజ్‌లలో

ఉమ్మడి మెదక్ జిల్లాలో 4674 చెరువుల అభివృద్ధి

- రూ. 985కోట్లతో అభివృద్ధి పనులు
- 4ఫేజ్‌లో 1600చెరువుల అభివృద్ధికి.. రూ.400కోట్ల ప్రతిపాదనలు
- సిద్దిపేట జిల్లాలో రూ. 469 కోట్లతో.. 1869 చెరువులు పూర్తి..
- 4ఫేజ్‌లో 250చెరువుల పనులకు.. ప్రతిపాదనలు సిద్ధం
- 4ఫేజ్‌తో గజ్వేల్ నియోజకవర్గంలో.. మొత్తం చెరువులను పూర్తి చేస్తాం..
- ఇరిగేషన్ శాఖ ఉమ్మడి జిల్లా ఎస్ఈ పద్మారావు


చెరువుల అభివృద్ధిపై ప్రజాప్రతినిధులతో చర్చిస్తున్న ఇరిగేషన్ ఎస్ఈ పద్మారావు

గజ్వేల్‌రూరల్: మిషన్ కాకతీయ 3ఫేజ్‌లలో 4674 చెరువులు, కుంటలను రూ.985 కోట్ల వ్యయంతో అభివృద్ధి చేస్తున్నట్లు ఉమ్మడి మెదక్ జిల్లా ఎస్ఈ పద్మారావు అన్నారు. గజ్వేల్ ఇరిగేషన్ కార్యాలయంలో బుధవారం భారీ నీటిపారుదల శాఖ మంత్రి హరీశ్‌రావు ఆదేశాల మేరకు నియోజకవర్గంలోని ప్రజాప్రతినిధులతో చెరువుల, కుంటల అభివృద్ధిపై ప్రత్యేక సమావేశం నిర్వహించారు. సమావేశంలో ప్రజాప్రతినిధుల ద్వారా ఆయా గ్రామాలలో చెరవుల, కుంటల అభివృద్ధికి చేపట్టాల్సిన పనుల వివరాలను తెలుసుకున్నారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ ఉమ్మడి మెదక్ జిల్లాలో మొదటి ఫేజ్ మిషన్ కాకతీయలో 1700ల చెరువులు, కుంటలను రూ.365కోట్లతో పనులు నిర్వహించి అన్ని చెరువుల పనులను పూర్తి చేశామన్నారు. 2వ ఫేజ్‌లో 1694చెరువుల పనులను రూ.435కోట్లతో నిర్వహిస్తుండగా వాటిలో 75శాతం చెరువులు పూర్తిస్థాయిలో పనులు చేశామని, మిగతా 25 శాతం చెరువులు ఈ మార్చికల్లా పూర్తి చేస్తామన్నారు. అలాగే 3ఫేజ్‌లో 1280 చెరువుల పనులను రూ.185కోట్లతో చేపట్టగా 50శాతం పూర్తయ్యాయని, మిగిలిన 50 శాతం చెరువుల పనులను కూడా మార్చికల్లా పూర్తి చేస్తామన్నారు. 4వఫేజ్ మిషన్ కాకతీయకు గాను ఉమ్మడి జిల్లాలో మరో 1600ల చెరువులను అభివృద్ధి చేయడానికి ఎంపిక చేయడంతో పాటు వాటిలో 373 కోట్ల పనులకు టెండరు ప్రక్రియ జరుగుతుందని, మిగతా పనులకు కూడా జనవరి నెలాఖరులోగా టెండర్లు పూర్తి చేసి పనులు ప్రారంభిస్తామని ఎస్ఈ పద్మారావు అన్నారు.

సిద్దిపేట జిల్లాలో 1869 చెరువులు...

మిషన్ కాకతీయ పథకంలో 1,2,3 ఫేజ్‌లలో సిద్దిపేట జిల్లాలో రూ.469 కోట్లతో 1869 చెరువుల, కుంటల పనులను పూర్తి చేశామని ఎస్ఈ పద్మారావు తెలిపారు. జిల్లాలో చెరువుల, కుంటల పనులను ఇరిగేషన్ శాఖ వేగంగా పూర్తి చేస్తుందన్నారు. కాగా మిషన్ కాకతీయ 4వ ఫేజ్‌లో కూడా 250 చెరువుల పనులకు ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నట్లు ఆయన తెలిపారు. వీటితో పాటు గతంలో అసంపూర్తిగా ఉన్న చెరువుల పనులకు కూడా నిధులు కేటాయించి పనుల పూర్తికి మంత్రి చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు.

4ఫేజ్‌తో మొత్తం చెరువులను పూర్తి చేస్తాం...

సీఎం కేసీఆర్ నియోజకవర్గమైన గజ్వేల్‌లో 4వ ఫేజ్ మిషన్ కాకతీయతో అన్ని చెరువుల అభివృద్ధి పనులు పూర్తవుతాయని ఇరిగేషన్ ఎస్ఈ పద్మారావు అన్నారు. సీఎం కేసీఆర్ ఈ మేరకు ప్రత్యేక ఆదేశాలు ఇచ్చినట్లు ఆయన విలేఖరులతో వెల్లడించారు. నియోజకవర్గంలో మొత్తం 725 చెరువులు, కుంటలు ఉండగా 3 ఫేజ్‌లలో 660 చెరువుల పను టలు పూర్తి చేశామని, 4 ఫేజ్‌లో ప్రస్తుతం రూ.12కోట్లతో 45చెరువుల అభివృద్ధికి ప్రతిపాదనలు పూర్తి కాగా మరో 20 చెరువుల అభివృద్ధికి త్వరగా ప్రతిపాదనలు పూర్తి చేయాలని ఇంజినీర్లకు ఆదేశాలిచ్చామన్నారు. గతంలో నిర్వహించిన చెరువుల పనుల్లో మిగిలిన పనులను కూడా పూర్తి చేయడానికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. కొన్ని చెరువుల శిఖం భూముల్లో పట్టా భూములున్నందున పనుల చేపట్టే సందర్భంలో ఇబ్బందులు తలెత్తుతున్నాయని, వీటన్నింటినీ ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి చట్ట సవరణలు చేసేవిధంగా చర్చిస్తామన్నారు. గజ్వేల్ పాండవుల చెరువును మినీట్యాంక్ బండ్ చేయడానికి ఇప్పటికే రూ.6కోట్లకు పైగా ఖర్చు చేశామని, మరో రూ.1.80కోట్లతో అదనపు హంగులను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. అలాగే ఫీడర్ ఛానల్ పనులు కూడా పూర్తి చేస్తామన్నారు. ఇప్పటివరకు నిర్వహించిన చెరువుల అభివృద్ధి పనులతో అందంగా తయారైనా ప్రతి ఏటా పెరిగే చెట్ల వల్ల ఇబ్బందిగా ఉన్న విషయాన్ని ప్రభుత్వంతో చర్చించి మెయింటెనెన్స్‌కు నిధులు కేటాయించాలని కోరామని, ఇందుకు ప్రభుత్వం కూడా సానుకూలంగా స్పందించిందన్నారు. నిధులు మంజూరు కాగానే ఆయా పనులు కూడా పూర్తి చేస్తామన్నారు. సమావేశంలో ఈఈ శ్రీనివాస్, డీఈఈ పవన్‌కుమార్, ఏఈ గురుప్రసాద్, ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

పేదింట్లో ఆడపిల్లల పెండ్లిళ్లకు ప్రభుత్వం చేయూత

- కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలు వరంలాంటివి...
- 44 మంది లబ్ధిదారులకు.. రూ.31.56 లక్షలు పంపిణీ...
- సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ...
- ఎమ్మెల్యే డాక్టర్ పి.బాబూమోహన్

అందోల్, నమస్తే తెలంగాణ : ఆడపిల్లల పెండ్లిళ్లకు తనవంతు సహాయంగా ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెట్టిన కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలు నిరుపేద కుటుంబాలకు ఓ వరంలా మారాయని అందోలు ఎమ్మెల్యే డాక్టర్ పి.బాబూమోహన్ అన్నారు. బుధవారం జోగిపేటలోని ఐబీ గెస్ట్‌హౌజ్ వద్ద అందోలు, అల్లాదుర్గం మండలాలకు చెందిన లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టీఆర్ఎస్ ప్రభుత్వం పేదల సంక్షేమం కోసం ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి, అమలు చేస్తుందన్నారు. ఆడపిల్లల పెండ్లిళ్లకు నిరుపేద, మధ్యతరగతి కుటుంబాలకు బాసటగా నిలిచేందుకు పథకాల ఆరంభంలో రూ.51 వేల చెక్కును అందించామని, పెరిగిన ఖర్చులకు అనుగుణంగా ప్రభుత్వం తనవంతుగా రూ.75 వేలను అందించేందుకు పెంచిందన్నారు. కుల, మతాలకు అతీతంగా ఈ పథకాలు వర్తిస్తాయని, ఆడపిల్లల పెండ్లిళ్లకు చేసే కుటుంబాలు కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాల కోసం దరఖాస్తు చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ నాగేశ్వరరావు, అత్మ కమిటీ చైర్మన్ లక్ష్మీకాంత్‌రెడ్డి, వైస్ ఎంపీపీ లింగాగౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ డీబీ.నాగభూషణం, జోగిపేట చేనేత సంఘం అధ్యక్షుడు అశోక్, మార్కెట్ డైరెక్టర్ మాణిక్‌రెడ్డి, టీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు చాపల వెంకటేశం, జగన్మోహన్‌రెడ్డి, యువత అధ్యక్షుడు రవీంద్రాగౌడ్, అనిల్‌రాజ్, దుర్గేశ్, శంకర్, వీరేశం, వినోద్‌రెడ్డి, మహేశ్ తదితరులు పాల్గొన్నారు.

44 మందికి...చెక్కులు అందజేత...

కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాల కింద దరఖాస్తు చేసుకున్న అందోలు, అల్లాదుర్గం మండలాలకు చెందిన 44 మంది లబ్ధిదారులకు రూ.31.56 లక్షల విలువ చెక్కులను ఎమ్మెల్యే అందజేశారు. అందోలు మండలంలో 23 మంది లబ్ధిదారులలో రూ.51 వేల చొప్పున ముగ్గురికి రూ.1.53 లక్షలు, రూ.75 వేల చోప్పున 20 మందికి గాను రూ.15 లక్షలు, అల్లాదుర్గం మండలానికి చెందిన 21 మంది లబ్ధిదారులలో రూ.51 వేల చొప్పున ముగ్గురికి రూ.1.53 లక్షలు, రూ.75 వేల చొప్పున 18 మందికి గాను రూ.13.50 లక్షల చెక్కులను లబ్ధిదారులకు ఎమ్మెల్యే అందజేశారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

ముఖ్యమంత్రి సహాయనిధి మంజూరు కోసం దరఖాస్తు చేసుకున్న వారిలో మంజూరైన లబ్ధిదారులకు అందోలు ఎమ్మెల్యే పి.బాబూమోహన్ చెక్కులను అందజేశారు. జోగిపేట పట్టణానికి చెందిన రెడ్డిపల్లి నాగభూషణానికి రూ. 3 లక్షల చెక్కును, మండల పరిధిలోని తాడ్మన్నూర్ గ్రామానికి చెందిన నజీమొద్దీన్‌కు రూ.32 వేల చెక్కును ఆయన అందజేశారు.


కల్యాణలక్ష్మి చెక్కును అందజేస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ పి.బాబూమోహన్

MASS.. CLASS.. ALL CENTRES BLOCKBUSTER HIT... విజయవంతమైన 3వ వారం



సుదర్శన్ 35 MM A/C - ఆర్.టి.సి.క్రాస్ రోడ్స్

11.00, 2.15, 5.45, 9.15

Enjoy 4k Digital projection & Dolby atmos sound System

SVC మహలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట్ 11.00, 2.00, 6.00, 9.00

SVC ఈశ్వర్ - అత్తాపూర్ 11.00, 2.00, 6.00, 9.00

SVC సంగీత - ఆర్.సి.పురం 11.00, 2.00, 6.00, 9.00

శ్రీలక్ష్మి - కర్మన్‌ఘాట్ 12.00, 3.00, 7.00, 10.00

విశ్వనాథ్- కూకట్‌పల్లి 11.45,2.45,6.45,9.45

SVC ప్రతిమా - కరీంనగర్

SVC దేవి - జనగాం

SVC రామకృష్ణ - షాద్‌నగర్

SVC నటరాజ్ - నల్గొండ

వరంగల్ జిల్లా

రాధిక - వరంగల్
అశోక- హన్మకొండ
లక్ష్మి - మహబూబాబాద్
భవాని - కాజీపేట్
తిరుమల - పాలకుర్తి
మోహన్ - కేసముద్రం
నారాయణ - హసన్‌పర్తి
లక్ష్మీ శ్రీనివాస - ములుగు ఘన్‌పూర్
జయశ్రీ - నర్సంపేట్
ఊర్వశి - భూపాలపల్లి
లక్ష్మి - మరిపెడ
తిరుమల- ములుగు
బాలాజీ- చేర్యాల్
వెంకటేశ్వర- ఏటూరునాగారం
సూర్యా కళామందిర్- నెక్కొండ
జయ డీలక్స్- పరకాల
రామకృష్ణ - తొర్రూర్
శ్రీలక్ష్మి - డోర్నకల్
సన్‌సినిమా- కమలాపురం
(ప్రారంభ చిత్రం)

ఖమ్మం జిల్లా

వినోద - ఖమ్మం
దుర్గ - కొత్తగూడెం
ఉదయ్‌భాస్కర్ - భద్రాచలం
సాయిబాలాజీ - సత్తుపల్లి
వెంకటేశ్వర - పాల్వంచ
సీతారామ - మణుగూరు
శ్రీ దుర్గ - బోనకల్
జగదాంబ - వెంకటాపురం
కళాంజలి - ఇల్లందు
శాంతి - మధిర
సాయి సుమన్ - అశ్వారావుపేట్
రఘు పిక్చర్ ప్యాలేస్ - చర్ల
వాసవి - వైరా
సాయిబాలాజీ - నేలకొండపల్లి
శివమ్ - సారపాక

కరీంనగర్ జిల్లా

తిరందాజ్ - కరీంనగర్
న్యూ అశోక - గోదావరిఖని
బాలాజీ - జగిత్యాల
విమల్ - సిరిసిల్ల
వెంకటేశ్వర ఎసి - హుస్నాబాద్
శ్రీనివాస - చొప్పదండి
వెంకటేశ్వర - కమాన్‌పూర్
శ్రీనివాస - పెద్దపల్లి
లక్ష్మి - మెట్‌పల్లి
లక్ష్మి - కోరుట్ల
అన్నపూర్ణ - హుజూరాబాద్
మురళి డీలక్స్- జమ్మికుంట
శ్రీ రాజ రాజేశ్వర- వేములవాడ
మహేశ్వరి- రాయికల్
సారథి పిక్చర్‌ప్యాలేస్- కమలాపూర్
అన్నపూర్ణ - ముల్కనూర్

నిజామాబాద్ జిల్లా

విజయ - నిజామాబాద్
ప్రియా 35ఎంఎం - కామారెడ్డి
వెంకటేశ్వర - బోధన్
మహేశ్వరి - బాన్సువాడ
వెంకటేశ్వర - ఆర్మూర్
వెంకటేశ్వర - పిట్లం
లక్ష్మి - ఎల్లారెడ్డి
వెంకటేశ్వర - దర్పల్లి
కృష్ణ - నందిపేట్
సుదర్శన్ - భీంగల్
పరమేశ్వర - బిచ్‌కుంద

మహబూబ్‌నగర్ జిల్లా

తిరుమల - మహబూబ్‌నగర్
శ్రీనివాస - వనపర్తి
శ్రీనివాస - గద్వాల్
బాబా 70 - నారాయణపేట్
శ్రీనివాస - జడ్చర్ల
రవి - నాగర్‌కర్నూల్
పరమేశ్వరి - కొత్తకోట
హైటెక్ - ఆత్మకూరు
నేషనల్ - కల్వకుర్తి
వెంకటేశ్వర - కొల్లాపూర్
వెంకట్రమణ - మక్తాల్
లక్ష్మి - కోస్గి
శివసాయి - ఐజా
శ్రీసాయిరాం - అచ్చంపేట్

నల్గొండ జిల్లా

వెంకటేశ్వర- మిర్యాలగూడ
2K ప్రొజెక్షన్‌తో ప్రారంభ చిత్రం
కిశోర్- సూర్యాపేట్
వెంకటేశ్వర - కోదాడ
వెంకటేశ్వర - పెబ్బేరు
తారసినిమా - మోత్కూర్
వెంకటేశ్వర - వలిగొండ
వెంకటేశ్వర - పెబ్బేరు
లక్ష్మి - యాదగిరిగుట్ట
వెంకటరమణ - నేరేడుచర్ల
భద్రాద్రి- భువనగిరి
శ్రీనివాస - చౌటుప్పల్
వెంకటేశ్వర - నకిరేకల్
శ్రీనివాస - హుజూర్‌నగర్
మనోజ్ - దేవరకొండ
సుజన - చిట్యాల
లక్ష్మి - మాల్
అచ్చిరెడ్డి - హాలియా
మల్లీశ్వరి - తిరుమలగిరి

ఆదిలాబాద్ జిల్లా

మహేశ్వరి - ఆదిలాబాద్
శ్రీనివాస - మంచిర్యాల
నారాయణ - నిర్మల్
బాలాజీ - బెల్లంపల్లి
వెంకటరమణ - కాగజ్‌నగర్
లక్ష్మి - ఖానాపూర్
తిరుమల-సి.సి.నస్పూర్
మహేశ్వరి - బాన్సువాడ
కమల- భైంసా

మెదక్ జిల్లా

సినీమ్యాక్స్ - మెదక్
సీతారామ - సిద్దిపేట
రుక్మిణి - సంగారెడ్డి
జ్యోతి - సదాశివపేట్
మహేశ్వరి - జహీరాబాద్
సంతోష్ - గజ్వేల్
శ్రీనివాస- దుబ్బాక
వెంకటేశ్వర - జోగిపేట్
సాయి డీలక్స్ - నర్సాపూర్
సాయిరాం - రామాయంపేట్
వెంకటేశ్వర - తూప్రాన్
సువర్ణ - నారాయణఖేడ్
లక్ష్మి - శంకరంపేట
పావని - వెల్దుర్తి

రంగారెడ్డి జిల్లా

సినీమ్యాక్స్ - వికారాబాద్
చంద్ర - తాండూరు
శారద - పరిగి
సాయిబాబా- శంకర్‌పల్లి
వెంకటేశ్వర - చేవెళ్ళ

రాయచూరు జిల్లా

పద్మనాభ - రాయచూర్
కనకదుర్గ - గంగావతి
కొడాలి సంగమేశ్వర-సింధనూర్
శివ - కొప్పల్
సవిత- దేసాయి క్యాంప్
అపర్ణ- మాన్వి
ఆనంద్- దేవదుర్గ్

PRASADS ఎన్.టి.ఆర్. గార్డెన్స్ 10.00, 12.45, 3.30, 4.45, 8.30, 11.00

INOX ఐనాక్స్ - బంజారాహిల్స్ 10.00, 1.40, 4.15, 7.20, 10.40

INOX ఐనాక్స్ MP MALL - కాచిగూడ 9.30, 12.15, 4.30, 7.30, 10.30

PVR పివిఆర్ - బంజారాహిల్స్ 10.15, 7.45, 11.00PM

PVR పివిఆర్ ఇన్‌ఆర్బిట్‌మాల్-మాదాపూర్ 10.00, 1.05, 4.10, 7.15, 10.20

PVR పివిఆర్ -పంజాగుట్ట 10.05, 1.25, 4.20, 7.55, 10.50

PVR పివిఆర్ Forum Mall - కూకట్‌పల్లి 10.05, 11.05, 1.10, 4.50, 7.55, 10.30, 11.00

BIG CINEMAS బిగ్ సినిమాస్ - అమీర్‌పేట్ 11.30, 1.30, 7.45, 10.45PM

BIG CINEMAS బిగ్ సినిమాస్ - శామీర్‌పేట్ 10.00, 4.15, 7.30, 10.30PM

Cine Planet Multiplex సినీప్లానెట్ - కొంపల్లి 10.30, 1.20, 4.20, 7.20, 10.10

TIVOLI టివోళి - సికింద్రాబాద్ 1.50, 7.50, 10.40 PM

MULTIPLEX విజయలక్ష్మి కాంప్లెక్స్ - ఎల్.బి.నగర్ 11.00, 1.45,4.45, 7.45, 10.45PM

ASIAN జిపిఆర్-కూకట్‌పల్లి 10.30, 4.30, 7.20, 10.20PM

Cinepolis సినీపోలిస్-కూకట్‌పల్లి 10.15, 1.50, 4.30, 7.15, 10.45

Cinepolis సినీపోలిస్-మల్కాజ్‌గిరి 9.45, 1.10, 3.55, 7.55, 10.15

ASIAN SHIVA GANGA శివగంగ - దిల్‌సుఖ్‌నగర్ 11.15, 2.00, 6.00PM

Cinepolis మంత్రామాల్ -అత్తాపూర్ 11.20, 1.20, 4.10, 7.50, 10.00

Cinetown సినీటౌన్ - మియాపూర్ 11.00, 6.00, 9.15PM

ASIAN LAXMIKALA CINEPRIDE లక్ష్మీకళ- మూసాపేట్ 11.30, 2.30, 6.30, 9.30 PM

ASIAN CINE SQUARE సినీ స్క్వేర్ - ఉప్పల్ 10.30, 1.40, 4.20, 7.30, 10.20PM

MIRAJ CINEMAS మీరజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 1.30, 4.30, 7.30, 11.00PM

ASIAN RADHIKA రాధిక- కాప్రా 10.45, 1.40, 7.35, 10.15PM

ASIAN M CUBE - అత్తాపూర్ 10.45, 1.40, 4.20, 7.35, 10.10PM

T తాల్లూరి - ఇసిఐఎల్‌క్రాస్‌రోడ్స్ 11.00, 6.00, 9.15 PM

ASIAN షా కాంప్లెక్స్ - హెచ్.ఎమ్.టి చింతల్ 2.15PM, 9.15 PM

ASIAN శ్రీదేవి మాల్ - హన్మకొండ

GEETHA ASIAN ఉషాప్రసాద్ - నిజామాబాద్

ఎస్2 సినిమాస్ - వరంగల్

మంజు - సికింద్రాబాద్ 11.00, 2.00, 6.00, 9.00

మెగా - దిల్‌సుఖ్‌నగర్ 11.15, 2.15, 6.15, 9.15

శ్రీరాములు - మూసాపేట్ 11.30, 2.30, 6.30, 9.30

శ్రీసాయిరాం - మల్కాజ్‌గిరి 11.15, 2.15, 6.15, 9.15

SVR'S శివశక్తి - కాప్రా 11.00, 2.00, 6.00, 9.00

భుజంగ - జీడిమెట్ల 11.00, 2.00, 6.00, 9.00

గోకుల్ - ఎర్రగడ్డ 11.15, 2.15, 6.15, 9.15

శ్రీలత - ఆర్.సి.పురం 11.15, 2.15, 6.15, 9.15

శ్రీకృష్ణ - ఉప్పల్ 11.15, 2.15, 6.15, 9.15

లక్ష్మి కళామందిర్ -అల్వాల్ 11.30, 2.30, 6.30, 9.30

సెన్సేషన్ సన్‌షైన్ - ఖైరతాబాద్ 11.00, 2.00, 6.00, 9.00

శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట్ 11.00, 2.00, 6.00, 9.00

పద్మావతి - కాచిగూడ 11.15, 2.15, 6.15, 9.15

సుష్మ - వనస్థలిపురం 11.15, 2.15, 6.15, 9.15

గెలాక్సీ - టోలిచౌకి 11.00, 2.00, 6.00, 9.00

సాయిరంగ - మియాపూర్ 11.00, 2.00, 6.00, 9.00

BR హైటెక్ - మాదాపూర్ 11.00, 2.00, 6.00, 9.00

భ్రమరాంభ - కూకట్‌పల్లి 11.30, 2.30, 6.30, 9.30

ASIAN స్వప్న 70 - కాటేదాన్ 11.15, 2.15, 9.00PM

సంతోష్ - ఇబ్రహీంపట్నం 11.00, 2.00, 6.00, 9.00

SV సినీపార్క్- పటాన్‌చెరు 11.00, 2.00, 6.00, 9.00

వెంకటేశ్వర - మేడ్చల్ 11.00, 2.00, 6.00, 9.00

జగదాంబ - ఘట్‌కేసర్ 11.00, 2.00, 6.00, 9.00

గణేష్ - శంషాబాద్ 11.00, 2.00, 6.00, 9.00

వైజయంతి - నాచారం 11.00, 2.00, 6.00, 9.00

కృష్ణ సినిమా - నాగారం 11.00, 2.00, 6.00, 9.00

శివరంజని - ఇస్నాపూర్ 11.00, 2.00, 6.00, 9.00

జ్యోతి - ఐడిఎ బొల్లారం 11.00, 2.00, 6.00, 9.00

కృష్ణ సినిమా - అలియాబాద్ 11.00, 2.00, 6.00, 9.00

రేపటి నుండి

సూపర్- బాలాపూర్
కళ్యాణి మూవీ మ్యాక్స్ - బోయిన్‌పల్లి
విమల్- బాలానగర్
శ్రీదేవి- చిలకలగూడ
అంబ- మెహదీపట్నం

ధ్యానంతో ఆరోగ్యం ఆనందం

అంగన్‌వాడీ టీచర్లకు ధ్యాన తరగతులు

జహీరాబాద్ రూరల్: వయసుతో నిమిత్తం లేని అభ్యాసన ధ్యానంతో పరిపూర్ణమైన ఆరోగ్యం మనశ్శాంతి కలుగుతుందని ధ్యాన శిక్షకురాలు కామాక్షి అన్నారు. కలెక్టర్ ఆదేశాల మేరకు బుధవారం మండలపరిధిలోని ఐసీడీఎస్ కార్యాలయానికి ఎదురుగా ఉన్న మైదానంలో శ్రీరామచంద్రన్ మిషన్ హార్‌ఫుల్‌నెస్ సంస్థ హైదరాబాద్ వారు అంగన్‌వాడీలకు ధ్యాన శిక్షణా తరగతులను ప్రారంభించారు. శిక్షణలో పాల్గొన్న ఆమె మాట్లాడుతూ.. జహీరాబాద్, జోగిపేట్, సదాశివపేట్, నారాయణఖేడ్, పటాన్‌చెరు ప్రాంతాలలో ధ్యాన తరగతులను నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రతి ప్రాంతంలో మూడు రోజుల పాటు ధ్యాన తరగతులు జరుగుతాయన్నారు.

ధ్యానంతో మనశ్శాంతి...

నిత్యం వివిధ సమస్యలతో సతమతమవుతున్న నేటి యువతీ యువకులు, వృద్ధులు మనశ్శాంతి లేక ఆనందాన్ని కోల్పోతున్నారు. మా సంస్థ ఆధ్వర్యంలో ఉచితంగా ఈ ధ్యాన తరగతులను నిర్వహించడం జరుగుతుందని వివరించారు. ఉన్న కొద్ది పాటి సమయంలో ధ్యానం చేస్తే మంచి ఆరోగ్యం ఆనందం పొందవచ్చని సూచించారు.

ఝరాసంగంలో...

ఝరాసంగం: మండల కేంద్రమైన ఝరాసంగంలోని సంగమేశ్వర డీఈడీ కళాశాలలో హార్ట్‌ఫుల్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో అంగన్‌వాడీ టీచర్లకు యోగా, ధ్యానంపై శిక్షణా తరగతులు నిర్వహించారు. బుధవారం ఝరాసంగం, రాయికోడ్ మండలాలకు చెందిన అంగన్‌వాడీ టీచర్లకు హార్ట్‌ఫుల్ స్వచ్ఛంద సంస్థ శిక్షకురాలు అరుణ యోగా, ధ్యానంపై తరగతుల ద్వారా శిక్షణ కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆరోగ్యం బాగుంటేనే ఆయుష్షు పేరుగుతుందన్నారు. ప్రతి రోజు ఉదయం 6 గంటలకు ఒక గంట సేపు ధ్యానం చేయాలని ఆమె సూచించారు. ఈ రోజుల్లో ఆరోగ్యం బాగుండేందుకు యోగా తప్పనిసరి అవసరమన్నారు. మా సంస్థద్వారా యోగా శిక్షణా తరగతులు ఉచితంగా ఇవ్వడం జరుగుతుందన్నారు. మూడు రోజుల పాటు పలు రకాల యోగా శిక్షణ ఇస్తామని ఆమె తెలియజేశారు. ఆరోగ్యంగా ఉన్నప్పుడే మనుస్సు ప్రశాంతంగా ఉంటుందన్నారు. అంగన్‌వాడీ పాఠశాలలకు వచ్చే చిన్నారులకు చక్కని విద్యాబుద్దులతో పాటు క్రమశిక్షణ ఇవ్వగలుగుతారన్నారు. శిక్షణా కార్యక్రమానికి తప్పని సరిగా హాజరు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో హార్ట్‌ఫుల్ స్వచ్ఛంద సంస్థ సిబ్బంది రాము, విశ్వనాథం, శ్రీశైలం, కళాశాల ప్రిన్సిపల్ సుధీర్, ఆయా మండలాల అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.



జహీరాబాద్ రూరల్: అంగన్‌వాడీలకు అవగాహన కల్పిస్తున్న దృశ్యం



ఝరాసంగం: యోగాపై అవగాహన కల్పిస్తున్న హార్ట్‌ఫుల్ స్వచ్ఛంద సంస్థ శిక్షకురాలు అరుణ



ఝరాసంగం: ధ్యానం చేస్తున్న అంగన్‌వాడీ టీచర్లు

మరుగుదొడ్ల నిర్మాణాలపై గ్రామసభ

కంగ్టి: మండలపరిధిలోని నాగూర్(బీ) గ్రామంలో బుధవారం మరుగుదొడ్ల నిర్మాణాలపై గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామసర్పంచ్ శరణమ్మ బండెప్ప మాట్లాడుతూ గ్రామంలో ప్రతిఇంటికి వ్యక్తిగత మరుగుదొడ్లను నిర్మించనున్నామన్నారు. మొదటివిడుతలో భాగంగా 50మరుగుదొడ్లకు సంబంధించిన సామగ్రి అందుబాటులో ఉందని తెలిపారు. వారంరోజుల్లో నిర్మాణాలను పూర్తి చేస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఐకేపీ సీసీ సంతోశ్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



నాగూర్(బీ)లో గ్రామసభ నిర్వహిస్తున్న అధికారులు

మరుగుదొడ్ల బిల్లులను అందించాలి...

మనూరు: మరుగుదొడ్ల నిర్మాణం పూర్తయిన వాటికి బిల్లులు అందించాలని మాయికోడ్ గ్రామస్తులు ఎంపీడీవో షాజీలోద్దీన్‌ను బుధవారం కోరారు. గ్రామంలో మరుగుదొడ్లు నిర్మించుకుని రోజులు గడుస్తున్నా తమకు బిల్లులు అందలేదన్నారు. మరుగుదొడ్ల నిర్మాణంపై ప్రత్యేక దృష్టి సారించి బిల్లులు అందేలా చూడాలని గ్రామస్తులు వివరించారు.

11వ పీఆర్సీ కమిటీ నియమించాలి

నారాయణఖేడ్ టౌన్: 11వ పీఆర్సీ కమిటీని వెంటనే నియమించాలని టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కాశీనాథ్ జాదవ్ అన్నారు. బుధవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయం ఎదుట ఆందోళన చేపట్టిన సందర్భంగా ఆయన మాట్లాడారు. 11వ పీఆర్సీ 2018జూలై 1వ తేది నుంచి అమలులోకి వస్తుందన్నారు. ఇందుకు గాను ముందస్తుగా వెంటనే కమిటీ వేసి అమలు చేయాలని అన్నారు. గత ప్రభుత్వాల తప్పిదం వల్ల ఇప్పటికీ రెండు పీఆర్సీల ఉద్యోగాలు కోల్పోయారని అన్నారు. కార్యక్రమంలో నరేశ్, విఠల్, తదితరులు పాల్గొన్నారు.

ముమ్మరంగా రోడ్డుపనులు



గంగాపూర్ గ్రామానికి బీటీ రోడ్డు వేస్తున్న దృశ్యం

ఝరాసంగం: రాష్ట్రప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల అభివృద్ధిని దృష్టిలో పెట్టుకుని రోడ్డు మార్గాలను అభివృద్ధి పరుస్తుందని పీఆర్ డిప్యూటీ సత్యనారాయణ రెడ్డి అన్నారు. బుధవారం రోడ్డు పనులు జరుగుతున్న చోట ఆయన మాట్లాడుతూ గంగాపూర్ నుంచి టేకూర్ వరకు బీటీ రోడ్డు నిర్మాణం చేపడుతున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ రోడ్డు పనులు (సీఆర్ ఆర్)కన్‌స్ట్రక్షన్ ఆఫ్ రూరల్ రోడ్స్ నిధులతో చేపడుతున్నట్లు పీఆర్ ఆయన తెలిపారు. 4.2 కిలోమీటర్ల దూరం తారు రోడ్డు నిర్మాణానికి రూ.1.70 కోట్లు మంజూరై పనులు చేపడుతున్నట్లు చెప్పారు. రోడ్డు నిర్మాణ పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలని సదరు కాంట్రాక్టరుకు ఆయన చూచించారు. ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాలకు వెళ్లే రహదారులను బీటీ రోడ్లుగా మార్చేందుకు కృషి చేస్తుందన్నారు. ఈ రోడ్డు మార్గం మీదుగా ఝరాసంగం, న్యాల్‌కల్ మండల ప్రజలు కర్ణాటక, మహారాష్ట్ర ప్రాంతాలకు ప్రజలకు ఉపయోగపడుతుందన్నారు. రోడ్డు నిర్మాణం కావడంతో తమ కష్టాలు దురమయ్యాయని గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

కుట్టు శిక్షణ కేంద్రాన్ని తనిఖీ చేసిన ఎంపీడీవో

న్యాల్‌కల్: మండల కేంద్రమైన న్యాల్‌కల్ ఇందిరా క్రాంతి పథం కార్యాలయంలో ఎంఎస్‌డీపీ పథకంలో భాగంగా మహిళలకు నేర్పిస్తున్న ఉచిత కుట్టు శిక్షణా కేంద్రాన్ని బుధవారం మండల అభివృద్ధి లక్ష్మిబాయి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కుట్టు శిక్షణా కేంద్రంలో మహిళలను నేర్పిస్తున్న విధానాన్ని పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకున్నారు.

నిరుపేద మహిళలు తప్పకుండా శిక్షణ కేంద్రానికి వచ్చి బట్టల కుట్టుటను నేర్చుకుని ఆర్థిక స్వావలంభన సాధించాలని సూచించారు. ఈ అవకాశాన్ని మండలంలోని మహిళలందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఆమె వెంట సూపరింటెండెంట్ రాజశేఖర్. ఈవోపీఆర్డీ యాదయ్య తదితరులున్నారు.

గీతమ్‌లో రీసెర్చ్ మెథడాలజీపై వికాస కార్యక్రమం

పటాన్‌చెరు రూరల్, నమస్తే తెలంగాణ: గీతమ్ డీమ్డ్ విశ్వవిద్యాలయ మేనేజ్‌మెంట్ విభాగం హైదరాబాద్ బిజినెస్ స్కూల్ (జీహెచ్‌బీఎస్) ఆధ్వర్యంలో ఈ నెల 18-19 తేదీల్లో రీసెర్చ్ మెథడాలజీ అండ్ డేటా సైన్సెస్ అనే అంశంపై రెండు రోజుల అధ్యాపక వికాస కార్యక్రమాన్ని (ఎఫ్‌డీపీ) చేపట్టనుంది. బుధవారం పటాన్‌చెరు మండలం రుద్రారం గ్రామ పరిధిలోని గీతమ్ డీమ్డ్ యునివర్సిటీ జీహెచ్‌బీఎస్ డీన్ అండ్ డైరెక్టర్ ప్రొఫెసర్ వై లక్ష్మణ్‌కుమార్ ఈ విషయాన్ని తెలిపారు. పరిశోధకులు, విద్యార్థులు ఎస్‌పీఎస్‌ఎస్‌లను వినియోగించి డేటా సైన్స్‌ను ప్రాథమిక, అత్యాధునిక నైపుణ్యాలతో తెలుసుకోవడంతో పాటు డేటాను విశ్లేషించే మార్గాలు, నాణ్యమైన పరిశోధనలను విలువరించేలా అవగాహన ఏర్పరచాలనే లక్ష్యంతో కార్యక్రమంను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఆసక్తి ఉన్నవారు అభ్యర్థులు తమ పేర్ల నమోదు, రుసుము, ఇతర వివరాలకోసం కార్యక్రమ సమన్వయకర్త ప్రొఫెసర్ కేవీఎస్ కృష్ణమోహన్‌ను 98490 66459ను సంప్రదించాలని కోరారు. krishnamohan.kuchimanchi@gitam.eduకు ఈ మెయిల్ ద్వార సంప్రదించాలని సూచించారు.

చెరుకు తోట దగ్ధం రూ.1.50లక్షల పంట నష్టం


కాలిపోయిన చెరుకు తోట

న్యాల్‌కల్: మండలంలోని మిర్జాపూర్(బీ) గ్రామంలో బుధవారం ఉదయం ప్రమాదవశాత్తు చెరుకు తోటకు నిప్పంటుకుని దగ్ధమైంది. స్థానిక గ్రామస్తుల కథనం ప్రకారం.. గ్రామానికి చెందిన కుమ్మరి చంద్రన్న అనే రైతుకు చెందిన పొలంలో ఉన్న చెరుకు తోటకు ప్రమాదవశాత్తు నిప్పంటుకుంది. ఈ విషయం తెలుసుకున్న రైతుతో పాటు ఇరుగుపొరుగు రైతులం దరూ పొలానికి వెళ్లి మంటలు ఆర్పివేసేందుకు ప్రయత్నించినా ఫలితం లేకుండా పోయిందన్నారు. రైతు పొలం పక్కనే ఉన్న రైతు పొలంలో చెత్త చేదారాన్ని తొలిగించి నిప్పుపెట్టడంతో గాలి వీయడంతో చంద్రన్న పొలంలో ఉన్న రెండు ఎకరాలలో చెరుకు పంట కాలిపోయిందన్నారు. ఈ సంఘటనలో దాదాపు రూ. 1.50 లక్షల మేరకు పంట నష్టం వాటిల్లిందని బాధిత రైతు చంద్రన్న వాపోయాడు.

'భగీరథ' నల్లా కనెక్షన్లపై సర్వే

ఝరాసంగం: మిషన్ భగీరథ నల్లా కనెక్షన్లు ప్రతి ఇంటికీ ఇచ్చేందుకు గ్రామాల్లో ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు సర్వే నిర్వహించారు. బుధవారం మండలంలోని కొల్లూర్, గంగాపూర్ గ్రామాల్లో ఆర్‌డబ్ల్యూఎస్ మండల ఎఈ సాబేర్ హుస్సేన్, పంచాయతీ కార్యదర్శి రాజుకుమార్‌లు పర్యటించి నల్లా కనెక్షన్ల కోసం సర్వే చేసి నివేదికలు రూపొందించారు. గతవారం రోజుల క్రితం గ్రామానికి మిషన్‌భగీరథ నీరు వచ్చినట్లు తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఉపాధ్యక్షుడు సుధామపాటిల్, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయ సంఘాల క్యాలెండర్ల ఆవిష్కరణ


క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న ఉపాధ్యాయ సంఘాలనాయకులు

ఝరాసంగ: ఝరాసంగం ఎమ్మార్సీ కార్యాయలం, కుప్పానగర్ జడ్పీ పాఠశాల ఆవరణలో పీఆర్టీయూ, టీఎస్ యూటీఎఫ్ ఉపాధ్యాయ సంఘాల నాయకులు 2018 నూతన సంవత్సర క్యాలెండర్లను బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయ సంఘాల నాయకులు మాట్లాడుతూ నూతన సంవత్సర క్యాలెండర్లను ఆవిష్కరించుకోవడం అభినందనీయమన్నారు. నూతన సంవత్సరంలో ప్రజలంతా సుఖ శాంతులతో ఉండాలన్నారు. కార్యక్రమంలో పలు ఉపాధ్యాయ సంఘాల నాయకులు బస్వరాజ్, రత్నయ్య, శ్యామ్, వెంకట్‌రావు, అబ్దుల్‌రషీద్, నర్సింహులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రణాళికాబద్ధంగా ఉపాధి పనులకు సిద్ధం కావాలి


మాట్లాడుతున్న ఎంపీడీవో రాములు

జహీరాబాద్ రూరల్: ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రణాళికాబద్ధంగా నిర్వహించాల్సిన ఉపాధి పనులకు మండలపరిధిలో ఉన్న ఎఫ్ఏలు సిద్ధం కావాలని ఎంపీడీవో రాములు అన్నారు. బుధవారం స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మండల స్థాయిలోని ఎఫ్ఏలకు ఉపాధి హామీ పనులపైన సమావేశం నిర్వహించారు. సమావేశంలో ఆయన మాట్లాడుతూ మండలపరిధిలోని అన్ని గ్రామగ్రామ పంచాయతీ స్థాయిలో ఉపాధి కూలీలకు ఉపాధి కల్పించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉండాలని ఆదేశాలివ్వడం జరిగిందని తెలిపారు. ప్రణాళికాబద్ధంగా పనులు చేసే ప్రదేశాలను ఎంపిక చేసుకోవాలని పేర్కొన్నారు. గత సంవత్సరంలో నిర్వహించిన పనులు గుర్తించుకుని కొనసాగించాల్సిన స్థలాలను ఎంపిక చేసుకోవాలని సూచించారు.

అలక్ష్యం వద్దు విధిగా పనులు చేయండి...

ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న స్వచ్ఛభారత్ మిషన్ పథకంలో పారిశుద్ధ్య నివారణలో భాగంగా మరుగుదొడ్ల నిర్మాణంలో అనుకున్న లక్ష్యాన్ని చేరుకోలేక పోతున్నామని హెచ్చరించారు. వంద శాతం మరుగుదొడ్ల నిర్మాణ పనులను వేగవంతం చేయాలని స్పష్టం చేశారు. అలాగే పంచాయతీ స్థాయిలో ఉన్న ఏడు రిజిస్టర్లలో పనుల వివరాలను ఎప్పటికప్పుడు నమోదు చేయాలన్నారు. అలాగే జాబ్‌కార్డులను అప్‌డేట్ చేయాలన్నారు. కార్యక్రమంలో ఏపీవో రాజ్‌కుమార్, ఎఫ్ఏలున్నారు.

సావిత్రిబాయి పూలేను స్ఫూర్తిగా తీసుకోవాలి

జహీరాబాద్, నమస్తే తెలంగాణ: సంఘ సంస్కర్తగా, ఉపాధ్యాయురాలుగా, రచయితగా నిమ్నవర్గాల అభ్యున్నతికి సావిత్రిబాయి పూలే ఎంతో కృషి చేశారని బీసీ సంఘం నాయకులు సుధీర్‌బండారి అన్నారు. బుధవారం జహీరాబాద్ పట్టణంలోని మాణిక్‌ప్రభు పాఠశాలలో సావిత్రిబాయి పూలే జయంతిని నిర్వహించారు. సావిత్రిబాయి పూలే తన భర్త జ్యోతిరావు పూలే ప్రోత్సాహంతో ఇంట్లోనే అక్షరాభ్యాసం చేసి విద్యావంతురాలు కావడం జరిగిందన్నారు. అట్టడుగు, వర్గాలు, మహిళల చదువు, సంపద వంటి సమస్యలు, వారి హక్కుల కోసం పోరాటం చేశారని గుర్తు చేశారు. ఉపాధ్యాయులుగా పని చేసి దేశ చరిత్రలో నిలిచిపోవడం జరిగిందన్నారు. ప్రతి ఒక్కరూ సావిత్రిబాయి పూలేను ఆదర్శంగా తీసుకుని చదువుకోవాలన్నారు. సమావేశంలో బీజేపీ మండల పార్టీ అధ్యక్షులు విశ్వనాథ్ యాదవ్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.


కోహీర్‌లో నివాళులర్పిస్తున్న ఎంఈవో శంకర్, సిబ్బంది

కోహీర్‌లో...

కోహీర్: దేశంలోనే ప్రథమ మహిళా ఉపాధ్యాయురాలిగా సావిత్రీబాయి పూలే రికార్డు సృష్టించారని మండల విద్యాధికారి శంకర్ ప్రశంసించారు. బుధవారం మండలంలోని కోహీర్ ఎమ్మార్సీ కార్యాలయంలో సావిత్రీ బాయి జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈవో మాట్లాడుతూ ఆమె తొలి ఉపాధ్యాయురాలిగా విధులు నిర్వహించి మహిళలకు ఆదర్శంగా నిలిచారని కొనియాడారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. కార్యక్రమంలో సిబ్బందిఉన్నారు.

న్యాల్‌కల్‌లో...

న్యాల్‌కల్: సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను బుధవారం మండలంలోని హద్నూర్, న్యాల్‌కల్ ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయా కళాశాలల్లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సావిత్రిబాయి పూలేను ఆదర్శంగా తీసుకుని ప్రతి ఒక్కరూ నడుచుకోవాలన్నారు. కార్యక్రమంలో ఆయా కళాశాలలకు చెందిన అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

ఝరాసంగంలో...

ఝరాసంగం: స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం బీసీసేన నాయకుల ఆధ్వర్యంలో సావిత్రి బాయి పూలే 187 జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ భారతీయ సమాజంలోని అణగారిన వర్గాల ఆశాజ్యోతి, దళితుల ఆరాధ్యదైవం, స్త్రీలకు ప్రత్యేక చదువులు నేర్పించిన మహోన్నతమైన ఉపాధ్యాయురాలు సావిత్రి బాయి పూలే అని కొనియాడారు. అన్యాయాలను రూపుమాపడానికి, అంటరానితనానికి వ్యతిరేకంగా పోరాడి తమ జీవితాలను త్యాగం చేసిన వారు పూలే దంపతులన్నారు. కార్యక్రమంలో పాఠశాల ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయులు రాంచందర్ భీంవంశీ, బీసీ సేన తాలూకా అధ్యక్షుడు పెద్దగొల్ల నారాయణ, సంఘం నాయకులు దత్తు, బస్వరాజ్, ఉపాధ్యాయులు రాజుకుమార్, రాజు, నాగేశ్వర్‌రావు, రమేశ్, కిషోర్‌బాబు, ఓంకార్‌స్వామి, వెంకట్‌రెడ్డి, మల్లేశం, ఈశ్వర్, సంజీవ్‌కుమార్, సుదర్శన్, ప్రమీల, వసంతకుమారి, విజయలక్ష్మీ, సుమలత, ఎల్సీ, సరిత, తదితరులు పాల్గొన్నారు.


ఝరాసంగం: సావిత్రి బాయిపూలే చిత్రపటానికి పూలమాలలు వేస్తున్న బీసీ సేన నాయకులు,ఉపాధ్యాయులు

మరుగుదొడ్ల నిర్మాణాలను వేగవంతం చేయాలి

న్యాల్‌కల్: మండలంలోని గ్రామాలలో వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణ పనులను వేగవంతం చేయాలని మండల అభివృద్ధి అధికారిణి లక్ష్మీబాయి అన్నారు. బుధవారం మండలకేంద్రమైన న్యాల్‌కల్‌లోని ఎంపీడీవో కార్యాలయంలో ఈజీఎస్ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈ నెల 26 వ తేదీలోగా మండలంలో గ్రామాలలో వందశాతం మరుగుదొడ్లను నిర్మించేలా చర్యలు తీసుకోవాలన్నారు. దీనికోసం ఈజీఎస్ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు, గ్రామ కమిటీ సభ్యులందరూ కలిసి గ్రామాలలో ఎప్పటికప్పుడు పర్యటించాలన్నారు. వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మించుకుంటే కలిగే లాభాలు, నష్టాలపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఒక్కొక్క మరుగుదొడ్డి నిర్మాణానికి ప్రభుత్వం రూ. 12 వేలను చెల్లిస్తుందని తెలిపి ప్రతి ఒక్కరూ మరుగుదొడ్డిని నిర్మించుకునేలా చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే మండలంలోని గ్రామాలకు మంజూరైన ఇంకుడుగుంతలు, తాగునీటి తొట్టిలు, పాడిగేదేల షెడ్లు, అంగన్‌వాడీ భవనాలు, శ్మశాన వాటికల నిర్మాణ పనులను చేపట్టేలా చర్యలు తీసుకోవాలన్నారు. సంబంధిత అధికారులు, సిబ్బంది విధుల పట్ల నిర్లక్ష్యం చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. సమావేశంలో ఎంపీపీ సూపరింటెండెంట్ రాజశేఖర్, ఈవోపీఆర్డీ యాదయ్య, ఏపీవో పెంటయ్య, ఈజీఎస్ ఈసీ హన్మంతు, టీఏ, ఎఫ్ఏలు, పంచాయతీ కార్యదర్శులున్నారు.


న్యాల్‌కల్: సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీడీవో లక్ష్మీబాయి

కోహీర్‌లో...

కోహీర్: మరుగుదొడ్ల నిర్మాణాల్లో లక్ష్యాన్ని సాధించాలని ఎంపీడీవో శ్రీనివాస్ కోరారు. బుధవారం కోహీర్ పట్టణంలోని ఎంపీపీ సమావేశ మందిరంలో ఉపాధిహామీ టీఏలు, ఎఫ్ఏలతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ.. స్వచ్ఛ జిల్లా ఏర్పాటుకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని కోరారు. వందశాతం మరుగుదొడ్లను నిర్మించి బహిరంగ మలవిసర్జన లేని మండలంగా తీర్చిదిద్దాలని పిలుపునిచ్చారు. ఉపాధిహామీ సిబ్బంది, పారిశుద్ధ్య కమిటీలు సమన్వయంతో పని చేయాలని కోరారు. ఈ నెల 26వ తేదీ లోగా లక్ష్యాన్ని సాధించాలన్నారు. సమావేశంలో ఏపీవో మాణిక్‌రావు, టీఏలు, ఎఫ్ఏలు పాల్గొన్నారు.

ఝరాసంగంలో...

ఝరాసంగం: మండలంలో కొనసాగుతున్న మరుగు దొడ్ల నిర్మాణాల పనులు త్వరలో పూర్తి చేయాలని క్షేత్రసహాయకులకు, పంచాయతీ కార్యదర్శులకు ఎంపీడీవో ఎల్లయ్య సూచించారు. బుధవారం మండలపరిషత్ సమావేశ మందిరంలో మరుగుదొడ్ల నిర్మాణాలపై కొనసాగుతున్న సమావేశానికి ఆయన హాజరై మాట్లాడారు. మండలానికి 4160 మరుగుదొడ్లు మంజూరు కాగా అందులో ఇప్పటి వరకు 1000 పూర్తయినట్లు నివేదికలు చెబుతున్నాయన్నారు. అందులో 485 నిర్మాణ దశలో ఉన్నాయి. మిగిలిన వాటిని త్వరలో పూర్తి చేయాలన్నారు. మండల స్థాయి అధికారులు ఎప్పటికప్పుడు నిర్మాణాలు పరిశీలించి నివేదికలు అందజేయాలన్నారు. అంతేకాకుండా నిర్మాణం పూర్తయిన మరుగుదొడ్లకు గుర్తింపు నెంబర్లు వేయించి నివేదికలు అందజేయాలని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో ఏపీవో అశోక్‌కుమార్, జేఈ, ప్రతాప్‌రెడ్డి, క్షేత్రసహాయకులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ...

బుధవారం ఝరాసంగం గ్రామ పంచాయతీ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ మరుగుదొడ్లు నిర్మించుకున్న 15 లబ్ధిదారులకు రూ.6వేల చొప్పున చెక్కులు అందజేశారు. అంతకు ముందు గ్రామంలో గ్రామసభ ఏర్పాటు చేసి ప్రజలకు మరుగుదొడ్లపై పలు సూచనలు సలహాలు అందజేశారు. అనంతరం గ్రామ సర్పంచ్ రుద్రప్పపాటిల్ మాట్లాడుతూ ప్రతి ఇంటికీ మరుగుదొడ్లు నిర్మించుకోవాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ముందుకు సాగుతుందన్నారు. అన్ని శాఖల అధికారులతోపాటు ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేస్తేనే లక్ష్యం చేరుకుంటామన్నారు. కార్యక్రమంలో క్షేత్రసహాయకుడు నర్సింహులు, గ్రామస్తులు రవిందర్, నర్సింహులు, మోహన్, అంజ్జూ, బాలమ్మ, అంజప్ప, రవిపాటిల్, తదితరులు పాల్గొన్నారు.


ఝరాసంగం: సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీడీవో ఎల్లయ్య

సమస్యల పరిష్కారానికే గ్రామసభ


గ్రామసభలో మాట్లాడుతున్న సర్పంచ్ రామకృష్ణారెడ్డి

జహీరాబాద్ రూరల్: గ్రామంలో పరిష్కరించుకోవాల్సిన వివిధ సమస్యలపైన గ్రామసభ నిర్వహించడం జరుగుతుందని సర్పంచ్ రామకృష్ణారెడ్డి తెలిపారు. బుధవారం మండలపరిధిలోని పస్తాపూర్ గ్రామంలో గ్రామసభ నిర్వహించారు. సభలో ఆయన మాట్లాడుతూ ప్రధానంగా గ్రామాన్ని మున్సిపల్‌లో విలీనం చేయడం గురించి చర్చించుకున్నామని గ్రామ ప్రజల అభీష్టం మేరకు గ్రామాన్ని మున్సిపల్‌లో కలపాలని తీర్మానించుకోవడం జరిగిందన్నారు. అలాగే గ్రామ ప్రజల సమక్షంలో గ్రామాభివృద్ధికి నిర్వహించుకోవలసిన పనులను గుర్తించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ గురునాథ్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శి సునిత, సభ్యులు శ్రీనివాస్‌రెడ్డి, అశోక్ పాల్గొన్నారు.

ప్రజల్లో చైతన్యం తీసుకురావాలి

కోహీర్: ప్రతిఒక్కరూ ఆరోగ్యంగా ఉండేందుకు ప్రజలను చైతన్యపరచాలని ఎంపీడీవో శ్రీనివాస్ అన్నారు. బుధవారం మండలంలోని సజ్జాపూర్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో గ్రామజ్యోతి వార్షిక ప్రణాళిక తయారీపై ప్రజాప్రతినిధులు, అభివృద్ధి కమిటీ సభ్యులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ గ్రామజ్యోతి కార్యక్రమంలోని ఏడు అంశాల్లో అభివృద్ధి సాధించేందుకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని కోరారు. గ్రామంలో ఇంటింటికీ మరుగుదొడ్డిని నిర్మించుకుని వందశాతం పారిశుద్ధ్యం సాధించాలన్నారు. అందరినీ అక్షరాస్యులుగా తీర్చిదిద్దాలని పిలుపునిచ్చారు.

హరితహారం మొక్కలను పరిరక్షించాలన్నారు. నగదు రహిత లావాదేవీలపై అవగాహన కలిగి ఉండాలని కోరారు. గ్రామాభివృద్ధికి కమిటీలు, ప్రజాప్రతినిధులు కలిసి కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో ఈవోఆర్డీ శ్రీనివాస్‌రెడ్డి, సర్పంచ్ ఆడివిరెడ్డి, నవీన్‌కుమార్, లక్ష్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్ కిట్లు అందుతున్నాయా..?

- పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని..
  దవాఖాన సూపరింటెండెంట్‌కు చురకలు
- జనవరి 26 నాటికి ఆధునీకరణ పూర్తికావాలి
- జిల్లా కేంద్ర దవాఖానలో
  కలెక్టర్ మాణిక్యరాజ్ కణ్ణన్ ఆకస్మిక తనిఖీ

సంగారెడ్డి చౌరస్తా: కేసీఆర్ కిట్లు సకాలంలో అందుతున్నాయా? అని కలెక్టర్ మాణిక్యరాజ్ కణ్ణన్ బాలింతలను నేరుగా అడిగి తెలుసుకున్నారు. దవాఖానలోని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేందుకు చర్యలు తీసుకోవాలని సూపరింటెండెంట్‌ను ఆదేశించారు. బుధవారం జిల్లా కేంద్ర ప్రభుత్వ దవాఖానను కలెక్టర్ మాణిక్యరాజ్ కణ్ణన్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. దవాఖానలోని మాతా శిశు కేంద్రంలో గల పోస్టునేటల్ వార్డులోని రోగులతో మాట్లాడుతూ దవాఖానలో వారికి అందుతున్న సేవల గురించి ఆరా తీశారు. కేసీఆర్ కిట్లు సకాలంలో ఇస్తున్నారా? అని అడిగి తెలుసుకున్నారు. దవాఖానను, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేలా చర్యలు తీసుకోవాలని దవాఖాన సూపరింటెండెంట్ రాజుగౌడ్‌ను ఆదేశించారు. పారిశుద్ధ్య విభాగంలో షిఫ్టుల వారీగా ఎంత మంది విధులు నిర్వహిస్తున్నారని అడిగి తెలుసుకున్నారు. రోగుల బాగోగులు చూసుకునే వారు సరిగ్గా లేరని, వెంటనే వారి సంఖ్యను పెంచి రోగులకు సేవలు అందించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఐదు బెడ్లకు ఒకరి చొప్పున ఉండేలా చూసుకోవాలన్నారు. ఆకస్మిక తనిఖీలో భాగంగా ప్రభుత్వ దవాఖాన పాత భవనాన్ని సందర్శించిన కలెక్టర్ అక్కడ రోగులతో పాటు వారితో వచ్చే సహాయకులకు వీలుగా ఉండేలా కుర్చునేందుకు ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. పాత భవనంలో సహాయకులు వేచి ఉండేందుకు వీలుగా వెయిటింగ్ హాల్‌ను ఏర్పాటు చేయాలన్నారు. కార్డియాలజీ విభాగపు నిర్మాణ పనుల పురోగతిని కలెక్టర్ పర్యవేక్షించారు. దవాఖాన ఆధునీకరణ పనులను జనవరి 26 నాటికి పూర్తి చేయాలని సంబంధిత ఇంజనీర్లను దవాఖానలో ప్రారంభానికి సిద్ధంగా ఉన్న వెల్‌నెస్ సెంటర్‌ను కలెక్టర్ సందర్శించారు. వినియోగంలోకి తెచ్చేందుకు సిద్ధంగా ఉంచడంపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఆకస్మిక తనిఖీలో కలెక్టర్ వెంట ఇన్‌చార్జి డీఎంఅండ్‌హెచ్‌వో డాక్టర్ గాయత్రీదేవి, ఆర్‌ఎంవో డాక్టర్ సంగారెడ్డి, డాక్టర్ శశాంక్ ఉన్నారు.



వైద్య సేవలపై ఆరా తీస్తున్న కలెక్టర్ మాణిక్యరాజ్ కణ్ణన్



దవాఖాన పరిసరాలను పరిశీలిస్తున్న కలెక్టర్ మాణిక్యరాజ్ కణ్ణన్

పోలీసు మినిస్టీరియల్ స్టాఫ్ క్యాలెండర్ ఆవిష్కరించిన ఎస్పీ



పోలీసు మినిస్టీరియల్ స్టాఫ్ క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న ఎస్పీ చంద్రశేఖర్‌రెడ్డి

సంగారెడ్డి టౌన్: తెలంగాణ పోలీసు మినిస్టీరియల్ స్టాఫ్ క్యాలెండర్‌ను ఎస్పీ చంద్రశేఖర్‌రెడ్డి ఆవిష్కరించారు. బుధవారం జిల్లా పోలీసు కార్యాలయంలో ఏఎస్పీ మహేందర్‌తో కలిసి నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్పీ చంద్రశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ నూతన సంవత్సరంలో ప్రతి ఒక్కరూ సుఖ శాంతులతో ఉండాలని ఆకాంక్షించారు. జిల్లాలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రతి ఒక్కరూ జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఏవో షేక్ హైదర్, ఏఆర్‌డీఎస్పీ సంజీవ్, ఆర్‌ఐ హరిలాల్, డీపీవో డిస్ట్రిక్ ప్రెసిడెంట్ నాగరాజు, జనరల్ సెక్రెటరీ సలీమ్, జాయింట్ సెక్రెటరీ సంతోష్‌సింగ్, ఆర్గనైజింగ్ సెక్రెటరీ వాల్యానాయక్, ట్రెజరర్ సౌజన్య, సూపరింటెండెంట్ సిరాజొద్దీన్, ఎస్‌బీఎస్ఐ దశరథ్,ఇతర పోలీసు కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వసతిగృహ విద్యార్థులకు మెరుగైన వసతులు

హత్నూర: వసతిగృహాల్లోవుంటూ చదువుకుంటున్న విద్యార్థులకు తెలంగాణ ప్రభుత్వం మెరుగైన వసతులు కల్పిస్తుందని డీటీడీవో మణెమ్మ తెలిపారు. బుధవారం సాయంత్రం హత్నూర మండలం సిరిపుర ఎస్టీ హాస్టల్‌ను ఆమె సందర్శించారు. ఈసందర్భంగా డీటీడీవో మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత పేద విద్యార్థులు వసతిగృహాల్లో వుంటూ చదువుకోవడంవల్ల ప్రభుత్వం వారికి మెరుగైన వసతులు కల్పిస్తున్నామన్నారు. అందులో భాగంగానే వసతిగృహాలకు మంచాలు, బల్లలు, బెడ్‌షీట్స్, బ్లాంకెట్స్, కార్పెట్స్ తదితర సౌకర్యాలు కల్పించడం జరుగుతుందన్నారు. అదే విధంగా విద్యార్థులు చదువులో రాణించడంకోసం ఉదయం, సాయంత్రం వలంటీర్లతో ప్రత్యేక తరగతులు నిర్వహిస్తామన్నారు. కాగా విద్యార్థులు కష్టపడి చదివి పరీక్షల్లో మంచి మార్కులు సాధించాలని సూచించారు. అంతకు ముందు పలు రికార్డులను పరిశీలించారు. కార్యక్రమంలో వార్డెన్ విష్ణువర్ధన్‌రెడ్డి, వలంటీర్లు నరేశ్, మహేశ్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



వసతిగృహంలో రికార్డులు పరిశీలిస్తున్న డీటీడీవో మణెమ్మ

బాక్సింగ్‌లో 'తారా' విద్యార్థినికి బంగారు పతకం

జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక

సంగారెడ్డి చౌరస్తా: ఎలైట్ ఉమెన్ సీనియర్ బాక్సింగ్ చాంపియన్‌షిప్ పోటీల్లో స్థానిక తారా ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థిని ఈఎస్ సంజన బంగారు పతకం సాధించింది. బుధవారం తారా కళాశాలలో బంగారు పతకం సాధించిన విద్యార్థిని సంజనను కళాశాల ప్రిన్సిపాల్ రాజేందర్‌కుమార్ అభినందించారు. గత నెలలో సికింద్రాబాద్ ఆర్‌ఆర్‌సీ మైదానంలో జరిగిన పోటీల్లో భాగంగా 51-54 కేజీల కేటగిరీలో బంగారు పథకం సాధించి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైంది. ఈ నెల 6 నుంచి 12 వరకు హర్యానాలోని రోహటంగ్‌లో జరిగే ఎలైట్ ఉమెన్స్ సీనియర్ బాక్సింగ్ చాంపియన్‌షిప్ పోటీల్లో పాల్గొననున్నది. జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థిని సంజనను కళాశాల ప్రిన్సిపాల్ రాజేందర్‌కుమార్, వైస్ ప్రిన్సిపాల్ మోహన్‌రావు, కోచ్ కృష్ణ, ఫిజికల్ డైరెక్టర్ జనార్దన్, అధ్యాపకులు శంకర్‌కుమార్, కరుణాకర్ అభినందించారు. జాతీయ స్థాయి పోటీల్లో విజయం సాధించి కళాశాలకు పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.



సంజనను అభినందిస్తున్న ప్రిన్సిపాల్ రాజేందర్‌కుమార్, అధ్యాపకులు

సంజనను అభినందించిన ఎస్పీ చంద్రశేఖర్‌రెడ్డి

బాక్సింగ్ చాంపియన్‌షిప్ పోటీల్లో బంగారు పతకం సాధించిన తారా కళాశాల విద్యార్థిని సంజనను జిల్లా ఎస్పీ చంద్రశేఖర్‌రెడ్డి అభినందించారు. జాతీయ స్థాయిలో జరిగే బాక్సింగ్ చాంపియన్‌షిప్ పోటీల్లోనూ రాణించాలని ఆయన ఆకాంక్షించారు. బాక్సింగ్ పోటీల్లో సంజనను ప్రోత్సహిస్తున్న ఆమె తండ్రి, ఎస్పీ కార్యాలయ సిబ్బంది ఈడీ సజ్జీవను కూడా ఎస్పీ అభినందించారు.



సంజనను అభినందిస్తున్న ఎస్పీ చంద్రశేఖర్‌రెడ్డి